


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :180 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 4 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :180 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 4 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఇది మన బెంచ్ మార్క్...

## తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
- రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం
- వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





పెన్ పవర్ డెస్క్:తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోం దని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, ఛైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

**లక్ష్యానికి తొలి అడుగు ఇది**

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. "గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- ఈనెల 17 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు
- సీఐడీ పీటీ వారెంట్ పై విచారణ జరిపిన కోర్టు
- తీర్పును వెలువరించే అవకాశం



పెన్ పవర్ డెస్క్:సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత వల్లభనేని వంశీ రిమాండ్ ను విజయ వాడలోని

వివరాలు 2లో..

## రాజధానిపై బొత్స సంచలన వ్యాఖ్యలు



- అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్న బొత్స
- అంత ఖర్చు చేసే స్తోమత తమ ప్రభుత్వానికి లేదని వ్యాఖ్య
- పార్టీలో చర్చించి రాజధానిపై నిర్ణయం తీసుకుంటామన్న బొత్స

వివరాలు 2లో..

## త్వరలోనే మెగా డీఎస్సీ

- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ
- అసెంబ్లీలో మంత్రి లోకేశ్ వెల్లడి
- గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని విమర్శ



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. వైసీపీ సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతలపాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి. విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ శాసనసభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల

వివరాలు 2లో..

## ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు...



- ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు
- ఆ తర్వాత చీఫ్ విప్, విప్ లకు సీట్లు
- ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుసలో జగన్ సీటు

వివరాలు 2లో..

## అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది



- ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శ
- కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్
- కాంగ్రెస్ నేతల మాటలు మినహా చేతలు లేవన్న సబితా ఇంద్రారెడ్డి

పెన్ పవర్ డెస్క్:అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొ దలైందని బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ మంత్రి సబితా ఇం ద్రారెడ్డి అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. మహే శ్వరం నియోజకవర్గంలోని

వివరాలు 2లో..

## రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా ఆ పని చేయాలి..

- లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు
- కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని ముఖ్యమంత్రి పిలుపు
- డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు ఇదొక్కటే మార్గమన్న సీఎం



పెన్ పవర్ డెస్క్:తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశా రు. డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు

వివరాలు 2లో..

## దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నాడన్న రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన హరీశ్ రావు



- ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఫిబ్రవరి 22న జరిగిందన్న హరీశ్ రావు
- ఫిబ్రవరి 21న తాను దుబాయ్ వెళ్లానన్న హరీశ్ రావు
- ఎస్ఎల్‌బీసీ పనులు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభం కాలేదని నిరూపించాలని సవాల్

పెన్ పవర్ డెస్క్:ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు తాను దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రమాదం జరిగిన రోజు హరీశ్ రావు దుబాయ్‌లో దావత్ చేసుకున్నారని, రెండు రోజుల తర్వాత తిరిగి వచ్చి రాజకీయం చేశాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు కదా, మీరేమంటారని టీవీ9 మీడియా ప్రతినిధి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం
- ఈ నెల 20న పోలింగ్
- అదేరోజు సాయంత్రం కౌంటింగ్




పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసం హరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబుల ఎమ్మెల్సీ పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే

వివరాలు 2లో..

## శాసనమండలిలో బొత్సకు దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చిన అచ్చెన్నాయుడు...

- అచ్చెన్న మాట్లాడుతుండగా బొత్స అభ్యంతరం
- ఉండమ్మా... అంటూ అచ్చెన్న వ్యాఖ్యలు
- బొత్స తన గురించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని వెల్లడి
- ఎమ్మెల్యే అయ్యాడు, మంత్రి అయ్యాడు అంటూ మాట్లాడుతున్నారని వివరణ
- మీలాగా గాలి వీస్తే గెలవడం, గాలి వీయకపోతే ఓడిపోవడం తన చరిత్రలో లేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:ఏపీ శాసనమండలి సమావేశాలలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఓ అంశంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతుండగా, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో అచ్చెన్నాయుడు స్పందిస్తూ... ఉండమ్మా, ఎవరైనా మాట్లాడొచ్చు... వాళ్లు, వీళ్లు మాత్రమే మాట్లాడాలని లేదు... ఎవరైనా స్పందించి మాట్లాడొచ్చు... సమష్టి బాధ్యతతో మాట్లాడొచ్చు... మేం చెప్పింది

## ఆరేళ్ల క్రితం మాట్లాడితే ఇప్పుడు అరెస్ట్ చేశారు

- పోసాని అరెస్ట్ అక్రమమన్న రోజా
- తప్పులను ఎత్తి చూపితే చంద్రబాబు సహించలేకపోతున్నారని విమర్శ
- కూటమి నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేయడం దారుణమని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా అన్నారు. ఎప్పుడో ఆరేళ్ల క్రితం మాట్లాడితే... మనోభావాలు దెబ్బతిన్నాయని ఇప్పుడు అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అన్యాయంగా బీఎన్ఎస్ 111 సెక్షన్ కింద కేసు పెట్టి అక్రమంగా ఇరికించారని

వివరాలు 2లో..

## ఉచిత విద్యుత్ కు రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నాం

- రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న గొట్టిపాటి
- 40,336 కనెక్షన్లు మంజూరు చేశామని వెల్లడి
- డిస్కమ్ ల మధ్య రేట్లలో అంతరం లేకుండా చూస్తామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే 40,336 వ్యవసాయ కనెక్షన్ లు మంజూరు చేశామని తెలిపారు. 22,709 కనెక్షన్ లు రైతులకు ఇచ్చి, ఇప్పటికే వినియోగంలోకి తెచ్చామని వెల్లడించారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు రూ. 2.60 లక్షలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్ కు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నేరరాజకీయాలకు ఫుల్ స్టాప్ లేనట్టేనా

దొంగకే శిక్ష వెయ్యమని దొంగకే చెబితే ఎలా ఉంటుంది..? ఆలోచించండి! కేంద్ర ప్రభుత్వం ధోరణి కూడా అచ్చం అలాగే ఉంది. న్యాయం తన పని తాను చేసుకుపోతుందని చెప్పే ప్రభుత్వం.. రాజకీయ నేతల్లో నేరస్థుల అంశం మాత్రం కోర్టులకు కాదు.. రాజకీయ నాయకులకే వదిలేయమంటోంది. వారికి ఎంత శిక్ష వేయాలన్నది వారే నిర్ణయిస్తారని చెబుతోంది. ఏంటీ విడ్డూరం అనుకుంటున్నారా..? అవును, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నేతలు.. రాజకీయ పదవులె చేపట్టకుండా, జీవితకాలం నిషేధించడం కఠిన చర్య అవుతుందట! ఇప్పుడున్న ఆరేళ్ల నిషేధం చాలు.. దాని కంటే ఎక్కువ శిక్ష వేయాలంటే అది పార్లమెంట్‌లో ఉన్న రాజకీయ నేతలకే వదిలేయమని మోడీ ప్రభుత్వం మొహమాటం లేకుండా చెబుతోంది. భారతదేశంలో నేరాలు, రాజకీయాలు ఎంతగా ముడిపడి ఉంటాయంటే? క్లీన్ పొలిటీషియన్‌ని భూతద్దంలో పెట్టి వెతకినా కనిపెట్టడం చాలా కష్టం. ప్రస్తుతం, చట్ట సభల్లో కూర్చున్న ప్రజాప్రతినిధుల్లో నేర చరిత్ర ఉన్నోళ్లు ఎంతమందో తెలిస్తే.. షాకవుతాం. అవినీతి, క్రిమినల్ కేసుల్లో దోషులుగా ఉన్నవాళ్లు చాలా మంది పార్లమెంట్, శాసనసభల్లో దర్జాగా కూర్చొని పాలన చేస్తున్నారు. వీళ్లందరి నేరాలూ కోర్టుల్లో రుజువైనా.. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. అధికారం చేపట్టొచ్చు.. అజమాయిషీ చేయొచ్చు. ఇది కరెక్టేనా..? కేంద్ర ప్రభుత్వం తీరు చూస్తుంటే.. "అందులో ఏమంత పాపం ఉంది..? నిరభ్యంతరంగా దోషులు రాజకీయాల్లో ఉండొచ్చని" అన్నట్లుంది. వివిధ క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం చాలా కఠినమైన చర్య అని కేంద్రం భావించింది.ప్రస్తుత చట్టాల ప్రకారం ఆరు సంవత్సరాల అనర్హత కాలం చాలని కేంద్రం, సుప్రీంకోర్టుకు తెలియజేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని.. దేశంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరుతూ.. న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణలో భాగంగా ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 8, సెక్షన్ 9 రాజ్యాంగ చెల్లుబాటుపై స్పందన తెలియజేయాలని కేంద్రంతో పాటు ఎన్నికల సంఘాన్ని ఈ నెల 10న సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలోనే కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో.. అనర్హత కాలాన్ని నిర్ణయించడం పూర్తిగా పార్లమెంటు పరిధిలో ఉంటుందని కేంద్రం పేర్కొంది.ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 (1) ప్రకారం, అనర్హత కాలం, దోషిగా తేలిన తేదీ నుండి ఆరు సంవత్సరాలు లేదా? జైలు శిక్ష విధించబడితే, విడుదల తేదీ నుండి ఆరు సంవత్సరాలు రాజకీయాల్లో పదవులు చేపట్టకుండా నిషేధం ఉంది. ఇక, సెక్షన్ 9 ప్రకారం, అవినీతి లేదా దేశ ద్రోహం కారణంగా తొలగించిన ప్రభుత్వ ఉద్యోగులను తొలగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలానికి అనర్హులుగా ప్రకటిస్తారు. అయితే, ఈ రెండు సందర్భాలలోనూ అనర్హత కాలం జీవితాంతం ఉండాలని న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోరారు. అయితే, కేంద్రం సమర్పించిన న్యాయ సమీక్ష అఫిడవిట్‌లో.. శిక్షల ప్రభావాన్ని నిర్థిష్ట కాలానికి పరిమితం చేయడం రాజ్యాంగ విరుద్ధం కాదనీ.. ఇది ఇప్పటికే ఉన్న చట్టం ప్రకారం సబబేనని కేంద్రం పేర్కొంది.ఇక, పిటిషనర్ లేవనెత్తిన అంశాలు.. విపరీత పరిణామాలకు దారి తీస్తాయనీ.. నిజానికి, దీనిపై చివరి నిర్ణయం తీసుకోవడం పార్లమెంటు శాసన విధానం పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, పార్లమెంట్ న్యాయ సమీక్షలో, సుప్రీంకోర్టు చట్టాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా కొట్టివేయొచ్చనీ.. కానీ, పిటిషనర్ కోరిన జీవితకాల నిషేధం సబబు కాదనీ కేంద్రం వాదించింది. దీనితో, ఈ అంశం న్యాయ వ్యవస్థకు సంబంధం లేదని పరోక్షంగా తేల్చిచెప్పింది కేంద్రం.ఇక, ప్రస్తుత చట్టాలు రాజ్యాంగపరంగా బలమైనవనీ.. అదనపు అధికార ప్రతినిధ్యం ఏమంత దుర్మార్గం కాదనీ కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అలాగే, దేశ రాజ్యాంగం.. ఇలాంటి అనర్హతలను నియంత్రించే మరిన్ని చట్టాలను రూపొందించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా? అనర్హతకు కారణాలు, అనర్హత వ్యవధిని నిర్ణయించే అధికారం పార్లమెంటుకు ఉందని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభలు, శాసన మండలి సభ్యత్వానికి అనర్హతలను వివరించే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 102, 191లను ఉటంకిస్తూ కేంద్రం తన అఫిడవిట్‌లో ఈ వాదనలు చేసింది.అయితే, ఏప్రిల్ 2013లో, సుప్రీంకోర్టు కనీసం రెండేళ్ల జైలు శిక్ష విధించబడిన ఎంపీలు, ఎమ్మెల్యేలను మూడు నెలల అప్పీల్ చేసుకునే అవకాశం లేకుండా వెంటనే సభ నుండి అనర్హులుగా ప్రకటిస్తామని తీర్పు చెప్పింది. కాగా.. నాడు, కేంద్రంలో ఉన్న యుపిఎ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చడానికి ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ చర్యను పూర్తిగా అర్థంలేనిదని అన్నారు. చివరికి ఆర్డినెన్స్‌ను రద్దు చేశారు.ప్రస్తుత నిబంధనల్లో? ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారం ఒక రాజకీయ నాయకుడు క్రిమినల్ కేసులో దోషిగా తేలితే ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తారు. ఆరేళ్ల తర్వాత తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది. నేరస్థులు రాజకీయాల్లో ఉండకూడదు ? పాలన స్వచ్ఛంగా ఉండాలంటే, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలినవారిపై శాశ్వత నిషేధం ఉండాలి. ప్రజాస్వామ్యంలో నైతిక విలువలు కాపాడాలి ? రాజకీయ నాయకులు అనేవారు ఎలాంటి మచ్చ లేకుండా ఉండాలి. కేంద్రం సమర్పించిన అఫిడవిట్ తర్వాత.. ఇప్పుడు సుప్రీంకోర్టు దీనిపై తుది తీర్పు ఇవ్వాల్సి ఉంది. కాగా.. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరిగే అవకాశముంది. ఇందులో, సరైన వాదోపవాదాలు జరిగితే.. రాజకీయ నాయకుల అర్హతలు, నిషేధ నిబంధనలపై భవిష్యత్‌లో మార్పులు వచ్చే అవకాశం కూడా ఉంది. కానీ, కేంద్రం దీనిపై స్పష్టంగానే తన అఫిడవిట్‌లో వివరణ ఇచ్చింది కాబట్టి, పార్లమెంట్‌లో చర్చకు వచ్చినా ఏ పార్టీ మార్పు చేయాలని అంగీకరిచకపోవచ్చు. ఎందుకంటే, పొలిటికల్‌గా ఎంత శత్రుత్వం ఉన్నా.. అల్టిమేట్‌గా అందరూ రాజకీయ నాయకులే..!నిజానికి, అవినీతిలో కూరుకుపోయిన రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్నాయి. దేశవ్యాప్తంగా జరిగిన సర్వేలు ఈ కుళ్ళిపోయిన నిజాన్ని ఎప్పటి నుండో ఎత్తి చూపుతున్నాయి. ఆ మధ్య.. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులలో దాదాపు 33 శాతం మందిపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీళ్లపైన ఉన్న కొన్ని అభియోగాలు చిన్నవే అయినప్పటికీ.. 20 శాతం మంది ఎంపీల మీద హత్యాయత్నం, ప్రభుత్వ అధికారులపై దాడి, దొంగతనం వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి.రాజకీయాల్లోకి ప్రవేశించడమంటే అవినీతికి పాల్పడడం అన్న అభిప్రాయం ఈ దేశంలో దాదాపు అందిరిలో ఉంది. ఏ ఎన్నికలు చూసుకున్న అధిక శాతం అభ్యర్థులు అయితే కోటీశ్వరులు, లేకపోతే నేరస్తులు. ఆర్థికబలం, అంగబలం లేనివాళ్ళు ఎన్నికల్లో గెలవరనే భావన పార్టీల్లోనే కాదు.. ప్రజల్లో కూడా బలంగా నాటుకుంది. ఆ బలాలు ఉన్న అభ్యర్థిని గ్యారెంటీగా ఏదో ఒక పార్టీవాళ్ళు లాగేసుకోవడం.. వాళ్లను గెలిపించేదాకా ప్రజల్ని ఆకర్షించడం అలవాటుగా మారింది. ప్రజలకు కూడా వేరే ఆప్షన్ లేకుండా పోయింది.నిష్పక్షపాతంగా ప్రభుత్వ విధానాలు అమలు కావు. నేరస్థులు నేతలైతే? ప్రభుత్వ ఉద్యోగుల సమగ్రతపై తీవ్రమైన ప్రభావం ఉంటుంది. ఇది సమాజంలో అవినీతిని పెంచుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును ప్రభావితం చేస్తుంది. సామాజిక అసమానతకు కూడా కారణమవుతుంది. ముఖ్యంగా, సమాజంలో హింసాత్మక సంస్కృతిని పెంచుతుంది. ముఖ్యంగా, దేశానికి వెన్నుముకగా ఉండాల్సిన యువత తప్పుదారి పడుతుంది. ఇలాంటి పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని తగ్గిస్తుంది.బదులుగా పార్టీకి మరింత డబ్బు వచ్చి పడుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. కర్ణుడి చావుకి సవాలక్షా కారణాలన్నట్లు నేరస్థులు రాజకీయాలను ఏలడానికి చాలా లొసుగులే ఉన్నాయి. అందుకే, నేరస్థులైన రాజకీయ నాయకులను రాజకీయ పోరాటం నుండి దూరంగా ఉంచడానికి పార్లమెంటు ఒక యంత్రాంగాన్ని రూపొందించడం అత్యవసరమని అంటున్నారు నిపుణులు. అలాగే, రాజకీయాలను నేరస్థుల నుండి దూరంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకారం అందించాలి. లేకపోతే.. త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం.. నేరస్థుల నిరంకుశత్వానికి బలైపోతుంది.

# ఇది మన బెంచ్ మార్క్...

- మొదటి పేజీ తరువాయి

ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్నో వనరులు... వినియోగించుకోండి**

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

**ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు**

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

# రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా ఆ పని చేయాలి..

- మొదటి పేజీ తరువాయి

కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని అన్నారు. ఎందుకంటే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే, తమిళనాట లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు నాగపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ... నియోజకవర్గాల పునర్విభజన కారణంగా నష్టపోకూడదంటే కొత్తగా పెళ్లైన జంటలు తక్షణమే పిల్లలు కనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. కొత్త జంటలు పిల్లలు కనేందుకు సమయంలో తీసుకోవాలని గతంలో తాను చెప్పానని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవుతున్నందున ఇప్పుడు పిల్లలను కనాలని, మనం జనాభా పెంచుకోకపోతే నష్టపోతామని సీఎం స్టాలిన్ చెప్పుకొచ్చారు. అదే సమయంలో, కొత్తగా పుట్టే పిల్లలకు తమిళ పేర్లే పెట్టాలని స్పష్టం చేశారు.

మరోవైపు ఇదే అంశంపై చర్చించడానికి ఈ నెల 5న భారీ అఖిలపక్ష భేటీకి డీఎంకే సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశానికి రావాలంటూ ఈసీ గుర్తింపు పొందిన 40కి పైగా రాజకీయ పార్టీలకు స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే ఆహ్వానం పంపిందని సమాచారం.

# అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది

- మొదటి పేజీ తరువాయి

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆమె అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కల్యాణ లక్ష్మి డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని ఆమె అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని

ముఖ్యమంత్రికి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని వ్యాఖ్యానించారు. ప్రజల మౌలిక సమస్యలను కూడా పరిష్కరించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పడం మినహా చేసిందేమీ లేదన్నారు.

# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

- మొదటి పేజీ తరువాయి

ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి తరపున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు, పవన్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన టీడీపీ నేత వర్మకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మిగిలిన మూడు సీట్లను వివిధ సామాజికవర్గాలకు ఇచ్చే అవకాశం ఉంది. సంఖ్యాబలం లేని వైసీపీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం కూడా దక్కే అవకాశం లేదు.

ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ వనితా రాణిని ఈసీ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. ఈరోజు నుంచే నామినేషన్లను స్వీకరిస్తారు.

# దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నాడన్న రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన హరీశ్ రావు

- మొదటి పేజీ తరువాయి

దివాలాకోరు రాజకీయానికి ఇది నిదర్శనమని హరీశ్ రావు బదులిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురు పెళ్లి వేడుకకు తాను దుబాయ్‌కి ఈ నెల 21న వెళ్లానని, ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఈ నెల 22వ తేదీ ఉదయం జరిగిందని, మధ్యాహ్నానికి ఈ ప్రమాదం వెలుగు చూసిందని గుర్తు చేశారు. సహచర ఎమ్మెల్యే ఇంట్లో వేడుకకు వెళ్లడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు స్పందించాల్సింది ప్రభుత్వమా? లేక ప్రతిపక్ష ఎమ్మెల్యేనా? అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగా భావిస్తున్నాడని చురక అంటించారు. తన తప్పును దాచుకోవడానికి రేవంత్ రెడ్డి గొంతు పెంచి మాట్లాడతాడని అన్నారు. ప్రతిపక్షాల మీద బురద జల్లి ప్రతి అంశాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారని అన్నారు.

**రేవంత్ రెడ్డికి సవాల్**

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యమే అని హరీశ్ రావు ఆరోపించారు. వారు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు.

# శాసనమండలిలో బొత్సకు దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చిన అచ్చెన్నాయుడు...

- మొదటి పేజీ తరువాయి

తప్పయితే దానికి నువ్వు మాట్లాడాలి... మేం మాట్లాడకూడదు అంటే అది తప్పు అంటూ బదులిచ్చారు. అచ్చెన్న ఈ క్రమంలో బొత్సకు అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. "అధ్యక్షా... ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి అధ్యక్షా. గౌరవనీయ బొత్స సత్తిబాబు గారు నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడారు. ఏదో ఎమ్మెల్యే అయ్యాడు, మంత్రి అయ్యాడు అంటూ మాట్లాడారు. నేను నిరంతరం ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిని. మీలాగా గాలి వీస్తే గెలవడం, గాలి వీయకపోతే ఓడిపోవడం ఎప్పుడూ నా లైఫ్ లో లేదు. గాలి వీచినా, గాలి వీయకపోయినా... ఎలాంటి క్లిష్ట సమయంలో అయినా గెలిచే వ్యక్తిని నేను. నాకెప్పుడూ పదవుల మీద వ్యామోహం లేదు. పదవి ఉన్నా, పదవి లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేసే తత్వం నాది" అంటూ అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

కాగా, గత ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

# ఆరేళ్ల క్రితం మాట్లాడితే ఇప్పుడు అరెస్ట్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ గతంలో చంద్రబాబు, బాలకృష్ణ, లోకేశ్ మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. వాళ్లపై ఇదే సెక్షన్ కింద కేసు నమోదు చేయగలరా? అని సవాల్ విసిరారు. వైసీపీ సానుభూతిపరులకు సాయం చేయవద్దని చంద్రబాబు చెప్పడం దారుణమని రోజా అన్నారు. వైసీపీ వాళ్లు కట్టే పన్నులను ప్రభుత్వం తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎదురు మాట్లాడినా, ఆయన తప్పులను ఎత్తిచూపినా సహించలేకపోతున్నారని... వాళ్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో రాష్ట్రాన్ని పాలిద్దామనుకుంటే... రేపు మళ్లీ అదే రిపీట్ అవుతుందని అన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత కూటమి నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని విమర్శించారు. మొన్నటి బడ్జెట్ తో ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అనే విషయం ప్రజలకు అర్థమయిందని అన్నారు.

# వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- మొదటి పేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ కోర్టు మరోసారి పొడిగించింది. ఈనెల 17 వరకు రిమాండ్ ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంశీపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్ ను కోర్టు విచారించింది. కేసు విచారణ సందర్భంగా వంశీని కోర్టు వర్చువల్ గా విచారించింది. దీనిపై కోర్టు రేపు తీర్పును వెలువరించే అవకాశం ఉంది. దీంతో పాటు బ్యారక్ మార్చాలంటూ వంశీ వేసిన పిటిషన్ ను కూడా కోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# రాజధానిపై బొత్స సంచలన వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతి గురించి వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్లు ఖర్చు చేసే స్తోమత తమకు లేదని... అందుకే మూడు రాజధానుల వైపు మొగ్గు చూపామని తెలిపారు. అందుకే అమరావతిని శ్మశానం అన్నామని... ఆ వ్యాఖ్యల్లో ఎలాంటి వివాదం లేదని చెప్పారు. పార్టీలో చర్చించి రాజధానిపై తమ నిర్ణయం ఏమిటో చెబుతామని అన్నారు. బొత్స చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు...

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. సీట్ల కేటాయింపుకు సంబంధించి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు శాసనసభలో ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు.

వీరి తర్వాత చీఫ్ విప్, విప్ లకు... ఆ తర్వాత సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలకు సీట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1వ నెంబర్ సీట్ ను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు 39వ నెంబర్ సీటును కేటాయించినట్టు డిప్యూటీ స్పీకర్ తెలిపారు. వైసీపీ శాసనసభాపక్ష నేత జగన్ కు ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుస సీట్ ను కేటాయించారు.

# త్వరలోనే మెగా డీఎస్సీ

- మొదటి పేజీ తరువాయి

చేయలేదని మంత్రి విమర్శించారు. గత 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల హయాంలో 13 డీఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. ఇక రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో 2014–19 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం 2014,18,19లలో మూడు డీఎస్సీలు నిర్వహించిందన్నారు. తద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి గణాంకాలను మంత్రి లోకేశ్ వివరించారు.

# ఉచిత విద్యుత్ కు రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్ ఫార్మర్లు కొనుగోలు చేశారని... ఇకపై అలా జరగకుండా చూస్తామని గొట్టిపాటి చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే ఫిర్యాదు చేసి వివరాలు ఇస్తే... కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఇస్తామని తెలిపారు. డిస్కమ్ ల మధ్య రేట్లలో అంతరం లేకుండా చూస్తామని చెప్పారు.

# పోసాని కృష్ణమురళిని కఠినంగా శిక్షించాలి: గోరంట్ల బుచ్చయ్య చౌదరి



సినీ నటుడు పోసాని కృష్ణమురళి ఓ మూర్ఖ శిఖామణి అని టీడీపీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎదుటివారి కుటుంబ సభ్యుల గురించి, వారి ఆడబిడ్డల గురించి మాట్లాడే ముందు ఆలోచించుకోవాలని చెప్పారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిని కఠినంగా శిక్షించాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు కూటమికి అనుకూలంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్ సర్కార్ చేసిన రూ. 43 వేల కోట్లు అప్పులను తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ బడ్జెట్ రూ. 3 లక్షల మార్క్ ను దాటిందని... ఆ ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. ఈసారి బడ్జెట్ లో అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యతను ఇచ్చినట్టు తెలిపారు. వ్యవసాయ, సంక్షేమ, అభివృద్ధి, పారిశ్రామిక, సేవా రంగాలకు గత ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు కేటాయించినట్టు తెలిపారు. వైసీపీ హయాంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, తమ ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రోడ్లను బాగుచేసిందని చెప్పారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# నేడు మద్యం విక్రయాలు నిషేధం

**జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ప్రకటన**

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 3** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి తూర్పు పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 135సి, మరియు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు మార్చి 4 తేదీన కాకినాడ జిల్లాలో మద్యం విక్రయాలను నిషేధించి, డ్రై డే ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మన్మోహన్ సగిలి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.లిక్కర్ షాపులతో పాటు, హొటళ్ళ,రెస్టారెంట్లు, క్లబ్బులలో కూడా ఈ నిషేధం విధించారు.





# రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**రాత్రి సమయాల్లో ట్రాక్టర్లతో అక్రమంగా మట్టి తరలింపు**

**తూతూ మంత్రంగా రెవిన్యూ అధికారులు చర్యలు**

**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 03** :మండలంలోని తూర్పులంక, తుమ్మలపల్లి గ్రామాలలో అక్రమ మట్టి రవాణా రాత్రి వేళల్లో యాదేచ్చగా సాగుతున్నాయి. రాత్రి సమయంలో లారీలు, ట్రాక్టర్లతో అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు.. గత 10 రోజుల నుండి రాత్రి వేళల్లో మట్టి తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చీకటి పడితే చాలు లారీలు, ట్రాక్టర్ల శబ్దాలతో గ్రామాల ప్రజలు విసుగెత్తిపోతున్నారు. రెవిన్యూ కార్యాలయాల చెంతనుండి మట్టిని తరలిస్తున్నా అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. యాదేచ్చగా మట్టి అక్రమ రవాణా జరుగుతుంటే మండల రెవిన్యూ అధికారులు ఆదివారం రాత్రి రెవిన్యూ సిబ్బందితో మట్టిని తరలిస్తున్నా వాహనాలను నిలుపుదల చేసి రవాణా అడ్డుకున్నారు. అధికారులు వాహనాలను సిజ్ చేయకుండా వదిలివేయడంతో పలు అనుమానాలు తావిస్తున్నాయి. మట్టి అక్రమ రవాణాను నామమాత్రంగానే అడ్డుకున్నారా లేదా పూర్తి స్థాయిలో నిలుపుదల చేస్తారో వేచిచూడాల్సిందే.

## ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో జరుగుతున్న

# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 3** :కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయ్యాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆసుపత్రి సిబ్బందితో ఆయన సమీక్షించారు .కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న నాబార్డ్ , ఇతర సివిల్ వర్క్స్ పై కలెక్టర్ ఏపీ ఎమ్మెస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరి హెల్త్, కాకినాడ జిల్లా పరిధిలో గల ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ ,మెడికల్ ఆఫీసర్ ఇంచార్జిలతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఆసుపత్రిలో పనులు ఏమేమి మంజూరు అయ్యాయి, ఎంతవరకు పూర్తి అయ్యాయి, ఎప్పటికీ పూర్తి అవుతాయి వాటి ప్రస్తుత స్థితి గతులు, పూర్తి అయినవి ఆసుపత్రులకు అప్పగించార లేదా తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని మరలా దీని గురించి రెండు వారాల తరువాత సమీక్ష ఉంటుందని తెలియచేశారు. ఈ సమావేశంలోఏపీఎమ్మెఎస్ డిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్ రత్నరాజు, జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డాక్టర్ ఎస్..స్వప్న ,డైరెక్టరేట్ ఆఫ్ సెకండరి హెల్త్,కాకినాడ జిల్లా పరిధిలో గల ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ , మెడికల్ ఆఫీసర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## రంగరాయ కళాశాలలో మెడిసిన్ పూర్తి చేసిన ఏజెన్సీ విద్యార్థులు






**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చి 03**:రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయితీ ఎర్రంపాడు గ్రామానికి చెందిన ముర్ల రాము భార్య సత్యవతికి ముర్ల సౌజన్య , ముర్ల శరణ్య కవలలు పిల్లలు .

2019 సంవత్సరంలో నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణులై సత్తా సాటారు. దీంతో ఇద్దరికీ ఒకటే ర్యాంకు రావడంతో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఐదు సంవత్సరాలు మెడిసిన్ పూర్తి చేసి ఈనెల రెండవ తేదీన రంగరాయ మెడికల్ కాలేజ్ ఆవరణలో ముఖ్య అతిథులుగా డాక్టర్ నరసింహ,జి,జి,హెచ్, సూపర్డెంట్ లావణ్య కుమారి, చేతుల మీదిగా డాక్టరేట్ పట్టాలను సౌజన్య, శరణ్యలకు అందజేశారు రంగరాయ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, డాక్టర్ శశి, డాక్టర్, మాధవి దేవి. ఏజెన్సీ విద్యార్థులు ఎంతో ప్రతిభతో ఈ విజయాన్ని సాధించినందుకు వారి తల్లిదండ్రులకు కూడా రంగరాయ కళాశాల సిబ్బందితో ఘనంగా సత్కరించారు ఇలాంటి పిల్లలను కన్నందుకు తల్లిదండ్రులు పెట్టు పుట్టాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో రంగరాయ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మురుగు వెళ్లే దారేది?





- శింగ గూడెం లో డ్రైనేజీలు కంపు కొడుతున్నాయి
- మల్లేశ్వరంలో స్తంభించిన మురుగుకాలువ

**ఏలూరు పెన్ పవర్ మార్చి 3 :** లింగపాలెం మండలం సింగగూడం గ్రామంలో పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామంలో మురుగు నీటి డ్రైనేజీలు మురుగుపారక కంపు కొడుతున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా ముళ్ళపొదలు, ముళ్ళ చెట్లతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. పంచాయతీ పరిధిలోని మల్లేశ్వరం ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మురుగు వెళ్లే దారి లేక మురుగునీరు డ్రైనేజీలో తిష్ట వేసింద. దీంతో ఆయా ప్రాంతాలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. వీటి తీవ్రత వల్ల దోమలు తీవ్రతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. రాత్రి సమయంలో కంటిమీద కునుకు ఉండడం లేదని, సాయంత్రమైతే చాలు దోమలు చుట్టుముడుతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే రోగాల బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది కొన్ని ప్రాంతాలను విస్మరించడంతో గ్రామంలోని కోదండ రామాలయం వద్ద, మరికొన్ని ప్రాంతాల్లో మురుగు కాల్వల ఆనవాళ్లే లేకుండా పోయాయి. అధికారులు స్పందించి గ్రామంలో పరిశుభ్ర వాతావరణం కల్పించాలని కోరుతున్నారు.

## ఏపీ ఎన్జీవో ఆధ్వర్యంలో

# సాంస్కృతిక ఆటల పోటీలు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 3** :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వారిచే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరింప చేయడం జరిగినది. 5వ తారీఖున జరిగే ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ వారిని ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటల నుండి స్థానిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్, కాకినాడ నందు జరిగే క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరి ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు, కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్,కోశాధికారి,వై పద్మ మీనాక్షి, సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు రాష్ట్ర మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి , కన్వీనర్ దేవి,కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కార్యదర్శి వై.రామకృష్ణ,మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం






**ముగ్గురు మృతి**

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 3:** జగ్గంపేట మండలం రామవరం జాతీయరహదారిపై సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన యువకులు షేక్ అబ్దుల్లా(17), రౌతుల హర్షవర్ధన్(15), వేసం మణికంఠ(17) బైక్ పై జగ్గంపేట వైపు వస్తుండగా రామవరం దాటిన తరువాత వెనుక వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో యువకుడు మణికంఠను ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు సంఘటన ప్రదేశానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. చేతికందొచ్చిన యువకులు మృతిచెందడంతో వారి కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.







# అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 3:** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్లో సోమవారం అన్నదానం నిర్వహించారు. అన్నా క్యాంటీన్ కు ఈ వారం గోకవరం గుబ్బలమ్మ గుడి కమిటీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు ఆచంట రాజుబాబు విజయలక్ష్మి దంపతుల కుమారుడు టిడిపి యువనేత ఆచంట బాబి డాక్టర్ శిరీష దంపతుల ఆర్థిక సహాయం అందించారు. ఈ అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) దాత ఆచంట రాజు, బాబీ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డేగల సత్తిబాబు, గోకాడ వెంకటేశ్వరరావు, గోకాడ వెంకటలక్ష్మి,



తుమ్మగంటి వీరబాబు, చిక్కాల సుగుణ, చిక్కాల శ్రీను, చిక్కాల లక్ష్మణ్, కోడూరి రమేష్, గారపాటి సత్తిబాబు, ఎండి కాజా, పుర్రె వీరబాబు, గుర్రన్న, సాంబారపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 3:** జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమం సోమవారం జగ్గంపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధన శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.తాతయ్య, వారి సిబ్బంది జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో 4 నెలల పైబడిన ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే నాలుగు నుంచి ఎనిమిది నెలలు ఆడ ఆవు, గేదె దూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.

## చార్ ధామ్ పాదయాత్ర యువకుడికి సత్కారం




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 3:** గుజరాత్ నుంచి బయలుదేరిన 22 సంవత్సరాల ఓ యువకుడు ఆధ్యాత్మిక చింతనతో చార్ ధామ్ పాదయాత్ర పేరిట జ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు దాదాపు 16 వేల కిలోమీటర్లు కాలినడకన పాదయాత్ర చేసుకుంటూ సోమవారం జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేట జాతీయ రహదారి మీదుగా వెళుతున్న ఆ యువకుడిని చూసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి అతన్ని స్థానిక రుచి హోటల్ కి తీసుకువచ్చి సాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. 22 సంవత్సరాల వయసులో పాదయాత్రగా దైవదర్శనాలు చేపడుతున్న ఆ యువకుడిని అభినందించారు. అనంతరం ఆ యువకుడికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి భోజనం, నిద్రించేందుకు బస ఏర్పాటు చేశారు. ఉదయం అల్పాహారం తీసుకుని ఇక్కడ నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరికి ఆ యువకుడు కృతజ్ఞతలు తెలిపి పాదయాత్ర ముందుకి కొనసాగించారు.

## దర్భగూడెంలో ఉత్సవాలను ప్రారంభించిన గడ్డమణుగు రవికుమార్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 3 :**దర్భగూడెం గ్రామంలోని కొలువైయున్న శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారి 50వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. సోమవారం ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడుతూ మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జరిగే ఉత్సవాలలో వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడనని తెలిపారు. ఆలయ అర్చకులు త్రినాథ్ శర్మ మరియు కమిటీ వారు గడ్డమణుగు రవికుమార్ నీ కలస స్థాపనతో ఆలయంలోనికి ప్రత్యేకంగా ఆహ్వానించి పూజలు చేపట్టారు. అనంతరం కమిటీ వారు చిరు సత్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాదు ,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కమిటీ సభ్యులు ముప్పిడి సురేష్ రెడ్డి, కేతిరెడ్డి రాఘవరెడ్డి, కోనేటి హనుమంతరావు ,అంబటి పుల్లారెడ్డి, పైడిమర్ల ప్రసాద్ రెడ్డి, కొప్పుల చౌదరి రెడ్డి ,పర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి ,కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముదునూరి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 03 :** ప్రతిపాడు గ్రామానికి చెందిన బండారు బాబురావు కుమారుడు మూర్తి నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏం ఏం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు కళ్యాణ మండపం అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా పట్టణాలకు వెళ్ళి పెళ్ళిళ్ళు చేద్దామనే వారికి కళ్యాణ మండపం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు , జువ్వల దొరబాబు , పోకనాటి వెంకటేశ్వరరావు , తూపాటి బాబ్జి , నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న అభిమానం మరువలేనిది..... వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





**– ధర్మవరంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం**

**– పలు శుభకార్యాలలో పాల్గొన్న ముద్రగడ**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 03 :** మండలంలోని ధర్మవరం గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులను ముద్రగడ గిరిబాబు ఆత్మీయంగా కలిశారు. అనంతరం ధర్మవరం గ్రామంలో మాగాపు శ్రీను కుమార్తె ఓణీ ఫంక్షన్, వేములూరి మణికంఠ గృహ ప్రవేశం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ధర్మవరం గ్రామంలో బలిజ వీర జట్లను మర్యాదపూర్వకంగా కలిసి వారితో ముచ్చటించారు. ముద్రగడ కుటుంబం అనుబంధాన్ని వీరజట్ల గిరిబాబుకు గుర్తు చేస్తూ తన తండ్రి పద్మనాభం చేసిన సేవలను వారు కొనియాడారు. నియోజకవర్గంలో ప్రజలు చూపిస్తున్న అభిమానం మరువలేనిదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పార్టీలతో సంబంధం లేకుండా




ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందించన ఘనత మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

## బీజేపీ నాయకుల చొరవతో పూడికతీత పనులు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 3 :** నగర పరిధిలో స్థానిక గ్లాస్ హౌస్ సెంటర్ చిట్టూరి వారివీధిలో కొన్నేళ్లుగా పూడికతీత పనులు నిర్వహించడం లేదు.ఈ విషయమై నగరపాలకసంస్థ దృష్టికి 29వ డివిజన్ ఇన్ఛార్జ్ చక్కా రమేష్ అధికారులకు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం స్పందించిన ఆరోగ్యవిభాగ సిబ్బంది సోమవారం ఉదయం 6గంటల ప్రాంతంలో ఇక్కడ చాలాకాలంగా మూతబడ్డ డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టారు.పెదమార్కెట్, సంతచెరువు తదితర ప్రాంతాల్లో త్వరలో పూడికతీత పనులు నిర్వహిస్తామని హెల్త్ఆఫీసర్ పృధ్వీ హామీనిచ్చారు.అనధికారికంగా డ్రైన్లపై అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగిస్తామని,టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్,సచివాలయ సిబ్బందికి బీజేపీ నాయకులు రమేష్, దొడ్డి వీరేంద్ర, చెల్లూరి సత్యనారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాకినాడ అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం



**పాల్గొన్న ఆదిత్య కళాశాల విద్యార్థులు**

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 3 :**స్థానిక ఆదిత్య డిగ్రీ, మహిళా కళాశాలల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం విద్యార్థులు కాకినాడ అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆదిత్య డిగ్రీ,పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.కోరింగ వణ్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఘనంగా జరిగింది. కాకినాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ చిత్తడి నేలలో పెరిగే మడ అడవులు ప్రకృతి వైపరిత్యాల నుండి ప్రజలను కాపాడటమే కాకుండా, ఇక్కడ ప్రత్యేకమైన కొన్ని జాతులు ఉన్నాయని ఇవి అంతరించి పోకూడదని అన్నారు. కోరంగి అభయారణ్యంలో గల వృక్ష, జంతు జీవరాశుల గురించి విద్యార్థులకు వివరించారు.ప్రకృతిని మానవుడే కాపాడాలని, అన్ని జీవులను బ్రతికిస్తూనే మనిషి మనుగడ సాగించాలని, ఒక్క జీవి అంతరించినా అది వినాసనమే అని, ప్రకృతి పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపాల్ కె కరుణ అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, రీసెర్చ్ సైంటిస్ట్ మహేష్ బాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,పి సురేఖ, వాలంటీర్లు పాల్గొన్నారు.




## కాట్రావులపల్లి పి.హెచ్.సి హెల్త్ సూపర్వైజర్, వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 3:** జగ్గంపేట మండలం కాట్రావుల్లపల్లి గ్రామంలో పి.హెచ్.సి లో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ కనకరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని సోమవారం ఆశా వర్కర్లు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆశా వర్కర్స్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీ రాణి ఆధ్వర్యంలో పి.హెచ్.సి ఎదుట ధర్నా నిర్వహించారు. కనకరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని, దళిత నాయకుడని చెప్పుకుంటున్న పులి ప్రసాద్ ను అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బేబీ రాణి మాట్లాడుతూ పీహెచ్ సి లో పని చేస్తున్న ఆశా వర్కర్లు మహిళలని చూడకుండా దుర్భాషాలాడడం చాలా దారుణమైన చర్యన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. కనకరాజుతో కుమ్మక్కైన వైద్యుడు శివబాబుపై చర్యలు తీసుకోవాలన్నారు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమల్ల పద్మ, జగ్గంపేట మండలం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో మాట్లాడుతున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 3 :**జీవో నెంబర్ 3 నీ చట్టం చేసి పునరుద్ధించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని పోలవరం ఎమ్మె ల్యే చిర్రి బాలరాజు సూచించారు. సోమవారం అసెంబ్లీ లో మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కొరకు రానున్న డీఎస్సీలో జీవో నెంబర్ 3 ని సడలించి ఏజెన్సీలో గిరిజనులకు అవకాశం ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ చూపాలని సూచించారు .కూటమి ప్రభుత్వంలో గిరిజనులను ఆదుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి కూడా కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో గిరిజనులు సప్లై నిధులు కేటాయించక గిరిజన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు .ప్లైన్ ఏరియాలో ఉన్నటువంటి అనేక గిరిజనులు గిరిజన హక్కులు కోల్పోతున్నారని అన్నారు. వారిని ఏజెన్సీ ప్రాంతంలో కలిపేందుకు కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలలలో అందించిన పరిపాలన ప్రజలు బెష్ అంటున్నారని తెలిపారు .

# వన్యప్రాణులను రక్షించుకోవాలి





**గంగవరం, పెన్ పవర్, మార్చి 3:**వన్యప్రాణులను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గంగవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.నూకరాజు దొర అన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం పురస్కరించుకొని సోమ వారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అడవుల పరిరక్షణ జంతువుల పరిరక్షణ చేపట్టాలని సూచించారు మొక్కల పెంపకం ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వరలక్ష్మి ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ప్రశాంత్ కుమార్, అరుణశ్రీ ,మాణిక్యం, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**పెనుమంట్ర,పెన్ పవర్,మార్చి-03:**మండల కేంద్రం పెనుమంట్ర తాసిల్దార్ కార్యాలయం నుంచి బ్రాహ్మణ చెరువు సెంటర్ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలులో భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగిందని పెనుమంట్ర ఐసిడిఎస్ సిడిపిఓ ఏ కృష్ణకుమారి సోమవారం తెలిపారు.
ఈ సందర్భంగా ర్యాలీనీ ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ
బాల్యవివాహాలు నిషేధించాలని అన్నారు. బాలికలకు 18 సం.లు, బాలురకు 21 సం.లు పూర్తి అయ్యేవరకు వివాహం చేయకూడదని అన్నారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడంవలన పిల్లల మానసిక, శారీరక అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి అవరోధాలు అని తెలియచేసారు. బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారికి, వివాహంలో పాల్గొన్నవారికి కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు.
ఆడపిల్లలను రక్షించాలి, ఆడపిల్లలను చదివించాలన్నారు.
సమాజంలో అన్నిరంగాల్లో మహిళలు అభివృద్ధి చెందినపుడే సమాజం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి అన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎలియమ్మ, సూపర్వైజర్ లు జి ఎం ఎస్ కె లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది డ్వాక్రా ఎ.పి.ఎం, వి.వో.ఏ లు, పాల్గొన్నారు.

# కూర పనసగా తరలిపోతున్న మధుర ఫలం

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 3:** ఏజెన్సీ నుండి మధుర ఫలమైన పనస వ్యాపారుల అత్యాశ వలన పిందె సమయములోనే కూర పనసగా మైదాన ప్రాంతాలకు తరలిపోతుందని స్థానికులు అంటున్నారు.

గతంలో ఏజెన్సీ పనసపండు అంటే మైదాన ప్రాంత వాసులకు ఎంతో ఇష్టం. పనస పండ్ల సమయంలో తినేవారు ఉండకపోవడంతో చెట్లపైనే పండి మాగిపోయి, మూగజీవాలకు ఆహారంగా ఉండేదని గిరిజనులు తెలిపారు. ప్రస్తుత సమయములో వ్యాపార దృక్పథంలో పనసకాయలు ముదరకుండానే, పింజ దశలోనే అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, పలువురు అంటున్నారు. ప్రస్తుతం కాయ పది రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని, మైదాన ప్రాంత మార్కెట్లో కేజీ 25 రూపాయల రేటు పలుకుతుందని పలువురు అంటున్నారు. రైతుకు మిగిలేది ఏమీ లేకపోయినా దళారులకు మాత్రం భారీగానే సొమ్ములు అందుతున్నాయని పలువురు అంటున్నారు. ప్రస్తుతం చిన్న పనసకాయను పది రూపాయలకు అమ్ముచుండగా నెల లేదా రెండు నెలల్లో పెద్ద కాయగా తయారై పండుగ అయితే 100 రూపాయల నుండి 300 రూపాయలు వరకు ధర పలుకుతుందని అంటున్నారు.






# యడవల్లి అంగన్వాడి కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తం






**ఏలూరు పెన్ పవర్ మార్చి 3 :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లేని కారణంగా చింతలపూడి ప్రాజెక్టు పరిధికి చెందిన లింగపాలెం మండలం ఎడవల్లి అంగన్వాడి కేంద్రం నిర్వహణ అష్టవేష్టంగా మారింది. ప్రాజెక్టు చింతలపూడి అయినా కేంద్రం లింగపాలెం మండల పరిధిలో ఉన్నప్పటికీ లింగపాలెం మండల స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులపై పరిరక్షణ కరువైంది.

**పోషన్ వాటికల నిర్వహణ లేమి**

చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత లేకుండా వారికి పోషకాహారం అందించేందుకు ఓటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పోషన్ వాటికల పేరిట స్థలాలు ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు పండించి నాణ్యమైన ఆహారం అందించాలని యోచించింది. దీనికి ఒక్కొక్క కేంద్రానికి రూ. 10 వేలు నిధులు మంజూరు చేస్తోంది. పోషన్ వాటికల నిర్వహణ లేమి కారణంగా ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటోంది.

**అపరిశుభ్రత లో చిన్నారుల తాగునీటి ట్యాంక్**

కేంద్రంలోని చిన్నారులు తాగే తాగునీటి ఆర్వో మిషన్ మూలన పడింది. చిన్నారులు ఉపయోగించేందుకు టాయిలెట్స్ లేవు. కనీసం అంగన్వాడీ కేంద్రానికి బోర్డు లేదు. చిన్నారులకు ఆహా పెట్టే ఆహారం పట్టిక మెనూ బోర్డు లేదు. తరగతి గదిలోనే చిన్నారులకు వంట చేసి పెడుతున్నారు.

**పర్యవేక్షణ మరిచిన అధికారులు**

అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు ప్రాథమిక విద్యా దస్త్రాల నిర్వహణ లేదు. కేంద్రం నిర్వహణ సరిగా లేకపోవడంతో చిన్నారులు ఆటపాటలతో



సరిపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైకాపా పాలనలో ఆంగ్లంలోనే ఉన్న పుస్తకాలను మార్చి, మాతృభాష మాధుర్యాన్ని చిన్ననాటి నుండి పిల్లలకు అందించాలనే లక్ష్యంతో తెలుగు పాఠ్య పుస్తకాలను మూడేళ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ (పీ పీ -1) మూడు నుంచి ఆరేళ్లలోపు వారికి పీపీ-2 పుస్తకాలు ఒక్కొక్కరికి ఐదు పుస్తకాలు అందిస్తున్నారు. కానీ ఈ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలు తప్ప చదువుపై మక్కువ పెంచేందుకు నిర్వాహకులు శ్రద్ధ చూపడం లేదని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పిఓ కట్టా సింహాచలం

**రాజవొమ్మంగి, పెన్ పవర్ మార్చ్ 03:**రాజవొమ్మంగి పి హెచ్ సి ని రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం సోమవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి లో రికార్డులను, అటెండెన్స్ పరిశీలించిఓ పి వివరాలు సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లో కాన్పుల సంఖ్య పెంచాలని గర్భిణీలు ఎంతమంది ఉన్నది వైద్యం అందుతున్న తీరు తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నది. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ బజార్ ను పి ఓ తనిఖీ చేశారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులను అందించాలని అలానే డిఫో లో స్టాక్ వివరాలు సంబంధిత అధికారులును అడిగి



తెలుసుకున్నారు.రాజవొమ్మంగి లో బస్సు సెల్టర్ నిర్మించాలని గతంలో వచ్చిన అభ్యర్థన మేరకు స్థలాన్ని పరిశీలించారు. తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ, వైద్యాధికారి సుష్మ, సేల్స్ఉమెన్ మాతయ్యమ్మ ఉన్నారు.

# మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలి



ఆకట్టుకున్న కొవ్వొత్తుల ర్యాలీ

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 03:**నేటి సమాజంలో మహిళలకు అన్ని విధాలుగా ప్రోత్సహించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కార్యకర్తల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈర్యాలీలో గ్రామ సచివాలయం, ఆరోగ్య, ఆశ సిబ్బంది పాల్గొని బారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలను అన్ని రంగాల్లో రాణించాలి అంటూ నినాదాలు చేశారు. బాల్య వివాహాలను నివారించాలని, అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు. ఈసందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పలుచోట్ల మొక్కలను నాటారు.సూపర్వైజర్లు టిఎన్వి,నాగలక్ష్మి, వై,అరుంధతి తదితరులు పాల్గొన్నారు,

# జనసేన ఆవిర్భావ సభ సమన్వయకర్త గా మల్లాడి

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 3 :**ఈనెల 14న పిఠాపురంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ సభకు సమన్వయ కమిటీ సభ్యునిగా జనసేన నాయకులు మల్లాడి రాజేంద్రను నియమించారు.ఈ కమిటీ సభ్యులు కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి సభ నిర్వహణ నిమిత్తం ఏర్పాటు చేసిన క్రౌడ్ మేనేజ్మెంట్ లాజిస్టిక్స్ కమిటీలతో సమన్వయం చేసుకుంటారు. కాకినాడకు చెందిన మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన జనసేన నాయకులు మల్లాడి రాజేంద్ర ను అనకాపల్లి పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆవిర్భావ సభ సందర్భంగా నాయకులు కార్యకర్తలతో సమావేశాలు సమన్వయ బాధ్యతలు అప్పగిస్తూ సమన్వయకర్తగా నియమించారు.



# ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షకు ఇద్దరు గైరహాజర్



**వై రామవరం,పెన్ పవర్, మార్చి 3:** సెకండ్ ఇయర్ ఇంటర్మీడియట్ మొదటి పేపర్ కు ఇద్దరు విద్యార్థులు గైరాజరయ్యారని ప్రిన్సిపాల్ జి.కృపారత్నం తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 139 మంది విద్యార్థులకు గాను 137 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి 55 మంది విద్యార్థులు, పి. ఎర్రగొండ గురుకుల కాలేజీ నుండి 69 మంది విద్యార్థులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుండి 13 మంది రెండవ సంవత్సరం మొదటి రోజు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఘనంగా కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి వర్ధంతి.




**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 03:**అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామం రజకపేటలో ఎన్డీఏ కూటమి నాయకులు రొక్కాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కోనసీమ ముద్దుబిడ్డ జిఎంసి బాలయోగి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జిఎంసి బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ కోనసీమ అభివృద్ధి జరిగిందంటే మాజీ లోక్ సభ స్పీకర్ స్వర్గీయ జిఎంసి బాలయోగి కృషినని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, జనసేన గ్రామాకమిటి అధ్యక్షులు రోళ్ల శ్రీను, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, అడపా శ్రీను, ఒలేటి పరమేశ్వరరావు, మోయిల గణపతి, చుట్టుగుళ్ల నిలకంఠం, మల్లిపూడి నవీన్, దొమ్మేటి రాజు, కారెం ప్రసాద్, దొమ్మేటి భావన్నా, ముత్యాల దుర్గారావు, దొమ్మేటి రాధాకృష్ణ, ఎలకతురి తాతాజీ, రొక్కాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**టి.నరసాపురం, పెన్ పవర్, మార్చి03:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈనెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలు మరియు చట్టాలు శిక్షలు గురించి వివరించారు. అదేవిధంగా బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించినట్లు సూపర్వైజర్ ఎం .లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఝాన్సీ, పద్మ,విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనూ జగన్ చిత్రాలు



● పట్టించుకోని తెలుగు తమ్ముళ్లు

**సీతానగరం, పెన్ పవర్, మార్చి:3:** బిజెపి జనసేన టిడిపి నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం లోనూ ప్రభుత్వ భవనాలలో గ్రామ సచివాలయాల్లో ఇంకా జగన్ చిత్రాలను సూచిస్తున్నారు, తెలుగు తమ్ముళ్లు సైతం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు, వివరాల్లోకి వెళితే సీతానగరం మండలంలో గ్రామ సచివాలయంలో వైకాపా ప్రభుత్వం హయాంలో నిర్మించినసచివాలయము రైతు భరోసా కేంద్రం కార్యాలయాల్లో
జగన్ చిత్రాలుఇంకా
దర్శనమిస్తున్నాయి, అయితే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం ఓడిపోయి కూటమి నేతృత్వంలో 161 సీట్లతో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేసి సుమారు పది నెలలు కావస్తున్న మండలంలో పలు కార్యాలయాల్లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రాలు మాత్రం
సచివాలయాల్లో ఉన్న డస్ట్ పిన్నులు తొలగించలేదు. పార్టీ ఆవిర్భావం నుంచి మేము తెలుగు దేశం పార్టీలో ఉంటున్నాం అంటూ చెప్పుకునే తెలుగుదేశం నాయకులతో పాటు నిత్యం పనులు నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు చూసి కూడా చూడనట్లు వ్యవహరిస్తున్నారు, కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ భరోసా పేరుతో వృద్ధులకు వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ కార్యక్రమం ప్రచారానికి మాత్రం మేము ముందంటూ ఫోటోలకు ఫోజులిస్తున్నారు, ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయాలపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రాలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పాముల వరలక్ష్మికి తుమ్మలపల్లి పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 3:** జగపతినగరం మాజీ ఎంపిటిసి పాముల వరలక్ష్మిని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరామర్శించారు. పాముల వరలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తుమ్మలపల్లి రమేష్ వరలక్ష్మి ని పరామర్శించి ఆమె కుమారుడు పాముల వీరబాబు ను వరలక్ష్మి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట గంధం ప్రభాకర్, పాములు చంటి, బొండా రమణ, చిక్కాల భగవాన్, నాగపోయిన శివ, చదలవాడ వేణు, మాదారపు వీరబాబు,రాజనాల శ్రీను,దుర్గాప్రసాద్, గోకేడ రమణ, రేవూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శుకుడు పుట్టు గ్రామంలో మంచినీటి కొరత తీర్చాలంటున్న పెసా కమిటీ కార్యదర్శి మజ్జి రామన్న.



**అనంతగిరి పెన్ పవర్ మార్చి 03.** వేంగడ పంచాయతీ శుకుడు పుట్టు గ్రామంలో దాహం కేకలతో గ్రామస్తులు అల్లాడుతున్నట్టు తన దృష్టికి తీసుకురావడం జరిగిందిదని పెసా కమిటీ కార్యదర్శి మజ్జి రామన్న అన్నారు. సోమవారం ఆయన శుకుడు పుట్టు గ్రామం సందర్శించడం జరిగిందని, గ్రామస్తులంతా మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పంచాయతీ కుళాయిలు ద్వార అందుతున్న పంచాయతీ నీరు అందటం లేదని, మోటారు మరామ్మత్తులకు గురి కావడంతో కొద్ది రోజుల నుంచి కుళాయిల ద్వారా మంచినీరు రావటం లేదని తక్షణమే మోటారు మరామత్తులు చేయించాలని ఆయన అన్నారు. శుకుడు పుట్టు గ్రామంలో నాయకులు, గ్రామీణ మంచినీటి పథకం అధికారులు పర్యటించడం లేదని, సంబంధిత అధికారులు ఆఫీసులకే పరిమిత కాకుండా శుకుడు పుట్టు గ్రామంల్లో పర్యటిస్తే మంచినీటి సౌకర్యం ఉన్నది లేనిది వారి దృష్టిలోకి వెళుతుందని, వీరు గ్రామాల్లో పర్యటించకుంటా కార్యాలయాల కే పరిమితం అవుతున్నారని, పలు గ్రామాల్లో మంచినీటి కొరత పూర్తిగా ఉందని వేసవికాలం సమీపిస్తుండటం తో తక్షణమే శుకుడు పుట్టు గ్రామంలో మరమ్మతులకు గురైన మంచినీటి పథకాన్ని మారామ్మతులు చేయించి నాణ్యతతో కూడిన ట్యాపులు వేయించి తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు మరమ్మతులు గురైన కుళాయిల వద్ద గ్రామస్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

# జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి లేదు





● త్రాగు నీటి సమస్యలపై ఫిర్యాదులకు ప్రత్యేక మొబైల్ నెంబర్ 08935 298900
● డిఆర్ఇఒ జవహర్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పాడేరు, మార్చ్ 03:** జిల్లాలో ప్రస్తుతం త్రాగు నీటి ఎద్దడి లేదని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే 08935 298900 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారి కె.ఎస్ జవహర్ కుమార్ తెలిపారు. , జిల్లాలోని 22 మండలాల ఫరిధిలో గల 427 గ్రామ పంచాయతీలలో 4,860 ఆవాసాలు ఉన్నాయని అందులో సుమారు 10,38,000 జానాభా నివశిస్తున్నారని వారికి రక్షిత మంచి నీరు అందించడమే లక్ష్యంగా, జిల్లా కలెక్టర్ శ్రీ ఎం ఎస్ దినేష్ కుమార్ వారి సూచనలు మేరగ్రామీణ నీటి సరఫరా విభాగం కృషి చేస్తోందని డిఆర్ఇఒ స్పష్టం చేసారు.

ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి ప్రారంభమైన సమ్మర్ క్రాస్ ప్రొగ్రాం కింద జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలను పరిశీలించడం జరిగిందని అన్ని పథకాలు పని చేస్తున్నాయని పేర్కొన్నారు. 2,237 పిడబ్ల్యుఎస్ పథకాలకు గాను ఇప్పటివరకు 1,568 పథకాలు పరిశీలించి అవసరమైన పథకాలకు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. మిగిలిన పథకాలను ఈ నెల 15వ తేదీలోగా పరిశీలించి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న 727 ఎంపిడబ్ల్యుఎస్ పథకాలను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 9,057 హేండ్ పంపులు ఉండగా 334 గ్రామ పంచాయతీలలో 6,068 హేండ్ పంపులను నేటి వరకు పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేయడం జరిగిందని, మిగిలినవి ఈ నెల 15వ తేదీలోగా పరిశీలించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఫ్లషంగ్ చేయవలసిన బోర్లను గుర్తించి ఒక్కొక్కదానికి పది వేలతో ప్రతిపాదించడం జరిగిందని, ప్రభుత్వం నుండి నిధులు అందితే వాటిని ఫ్లషింగ్ చేయడం జరుగుతుందని వివరించారు.

ప్రతీ నెలలో మొదటి మూడవ శనివారముల నాడు, ప్రతీ నీటి వనరులను శుభ్రం చేయుట, మరియు ప్రతీ రోజు క్లోరినేషన్ చేయుట, ఆయా గ్రామ పంచాయితీ అధ్వర్యంలో పంచాయితీ అధికారులు సమక్షములో చేయుట జరుగుచున్నదని కూడా వివరించారు.

# జిల్లా స్థాయి సెమినార్ లో శ్రీ నిధి కి ప్రధమ స్థానం..



**కురుపాం,పెన్ పవర్, మార్చి- 3,** నేషనల్ సైన్స్ డే సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో ఎపి మోడల్ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని నెల్లి శ్రీనిధి మొదటి స్థానం సాదించింది. మన్యం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సెమినార్ "ఎంపవరింగ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వికసిత్ భారత్" అనే అంశంపై ఉల్లి భద్ర జడ్పీ ఉన్నత పాఠశాల లో సెమినార్ ఉత్తమ ప్రతిభ చాటి శ్రీ నిధి మొదటి స్థానంలో నిలిచింది..మన్యం జిల్లా లో అన్ని మండలాల్లో నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ
అధికారి ఎన్ .తిరుపతి నాయుడు బహుమతి ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి ,ఉపాధ్యాయులు ,క్లాస్ టీచర్ కె.లక్ష్మి రాజ్యం, సైన్స్ ఉపాధ్యాయులు హరిప్రసాద్ ,విద్యార్థులు అభినందించారు

## శ్రీనూకాంబిక అమ్మవారికి గ్రామోత్సవం

పినపళ్ల లో బుట్టగరగ విశేష ఆదరణ



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 03:** మండలంలోని పినపళ్లలో శ్రీనూకాంబిక అమ్మవారికి సోమవారం అత్యంత వైభవంగా గ్రామోత్సవం జరిగింది. చింతలూరులో వేంచేసియున్న గ్రామదేవత శ్రీనూకాంబిక అమ్మవారు గ్రామాల్లో పర్యటనలో భాగంగా చర్మ వాయిధ్యాల నడుమ బుట్టగరగ రూపంలో మూడవ రోజు స్థానిక పుర వీధుల్లో ఇంటింటికి దర్శనమిచ్చింది. ఈసందర్భంగా బుట్ట గరగను నెత్తిన ధరించిన ఆలయ అర్చకుల పాదాలను మహిళ భక్తులు పసుపు నీళ్లతో కడిగి నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమలను అందజేసారు. మొక్కుబడులు తీర్చుకుని హారతులు పట్టి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. ఈనెల 13 వరకూ మండలంలోని వివిధ గ్రామాల్లో రోజుల పాటు అమ్మవారు బుట్టగరగ రూపంలో దర్శనమివ్వనున్నట్లు ఈఓ ఉండవల్లి వీర్రాజు చౌదరి తెలిపారు

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన పిఓ కట్టా సింహాచలం





**రాజవొమ్మంగి, పెన్ పవర్ మార్చ్ 03:** రాజవొమ్మంగి లో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం సోమవారంపరిశీలించారు.ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కలిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎపిఆర్ బాలికల జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచి వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా వెలుతురు,ఫ్యాన్లు, త్రాగునీరు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలనన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగా పరీక్ష కేంద్రాలకు హాజరు అవ్వాలన్నారు. ఏజెన్సీలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా జరిగేందుకుతగు చర్యలు తీసుకోవడం జరిగిందని పి ఓఅన్నారు. పి ఓ వెంట తాహసిల్దార్ సత్యనారాయణ, ఇంచార్జ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు ఉన్నారు.
సెకండ్ ఇయర్ పరీక్షకు 273 మంది విద్యార్థులు హాజరు
ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు:-
రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల కళాశాల నందు సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ తెలుగు, ఒకేషనల్ విద్యకు చెంది 278 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 273 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ఎగ్జామ్స్ చీప్ సూపర్డెంట్ సంతోష్ కుమారి తెలిపారు. జనరల్ విభాగంలో 261 మంది, ఒకేషనల్ 17 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా జనరల్ విభాగంలో ఐదుగురు విద్యార్థులు గైర్ హాజరు అయినట్లు ఆమె తెలిపారు.

## సెకండ్ ఇయర్ పరీక్షకు 273 మంది విద్యార్థులు హాజరు

ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు



**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్ 03:** రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల కళాశాల నందు సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ తెలుగు, ఒకేషనల్ విద్యకు చెంది 278 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 273 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ఎగ్జామ్స్ చీప్ సూపర్డెంట్ సంతోష్ కుమారి తెలిపారు. జనరల్ విభాగంలో 261 మంది, ఒకేషనల్ 17 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా జనరల్ విభాగంలో ఐదుగురు విద్యార్థులు గైర్ హాజరు అయినట్లు ఆమె తెలిపారు.

## టెన్త్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతకు కృషి

ఏటీడబ్ల్యూవో జయనాగ లక్ష్మి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ మార్చి 3:** గూడెం కొత్త వీధి మండలం పెదవలసలో గల గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి అన్నారు. మండలంలోని పెదవలస బాలుర ఆశ్రమ పాఠశాలను సోమవారం సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులోనున్న సదుపాయాలు, భోజనాలు తనిఖీ చేశారు. పది, తొమ్మిది తరగతుల విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలు ఈనెల 17 నుంచి ప్రారంభంకానున్నాయన్నారు. విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావడానికి గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక స్టడీ ప్రణాళికను అమలుపర్చిందన్నా రు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలన్నారు.విద్యా ర్థులకు అర్థం కాని పాఠ్యాంశాలను మరోసారి బోధించాలన్నారు. విద్యార్థుల ఆరో గ్యం పై హెచ్ఎం, వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వార్డెన్ కచ్చితంగా రాత్రి వసతి గృహంలో బస చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి. అప్పారావు, వార్డెన్ సిహెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

## సాగుల ఘాటీలో ఘోర రోడ్డు ప్రమాదం

- టైరు పేలి మంటలు రావడంతో దగ్ధమైన జీపు
- ఒకరు మృతి పలువురికి గాయాలు





**గూడెంకొత్తవీధి, పెన్ పవర్ మార్చి 3 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ సాగుల ఘాటీలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో ఆర్వీ నగర్ వారపు సంతకు ఎర్రగడ్డ నుండి బయలుదేరిన వాహనం (జీపు) సాగులు ఘాటి ఎక్కుతున్న సమయంలో అకస్మాత్తుగా టైరు పేలడంతో అదుపుతప్పి మంటలు వ్యాపించడంతో జీపు పూర్తిగా కాలిపోయింది.ఈ ప్రమాదంలో ఎర్రగడ్డ గ్రామానికి చెందిన మర్రి వెంకటరావు(55) అక్కడికక్కడే మృతి చెందాడు.పలువురికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో గాయాలైన వారికి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో ఆ రహదారి గుండ ప్రయాణించేందుకు ప్రయాణికులు హడలిపోతున్నారు. ఎక్కువగా ఘాటి ఉండడమే ప్రమాదాలకు కారణమని ఇరువైపుల రక్షణ గోడలు ఏర్పాటు చేస్తే ప్రమాదాల తీవ్రత తగ్గే అవకాశం ఉందని వాహన చోదకులు ప్రయాణికులు కోరారు.

# పాత నేరస్తుడు రౌతు మల్లేష్ అరెస్ట్





- ప్రధాన అనుచరుడు నవీన్ కూడా అరెస్ట్
- స్కూటీ, 22 కిలోల గంజాయి, 138 గ్రాముల బంగారం, మూడు కత్తులు, 45 వేలు నగదు స్వాధీనం
- మీడియా ముందుంచిన డియస్పి శ్రీనివాసరావు

**నర్సీపట్నం, పెన్ పవర్ ( మార్చ్ 03) :**అత్యంత ప్రమాదకరమైన నేర చరిత్ర కలిగిన పాత నేరస్థుడు రైతు మల్లేష్ ను ఎట్టకేలకు నర్సీపట్నం పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు నర్సీపట్నం పాలిటెక్నిక్ కాలేజ్ వైపు పాత నేరస్థుడు రౌతు మల్లేష్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారం మేరకు మాటు వేశారు. స్కూటీపై వస్తున్న రౌతు మల్లేష్ ను, అతని ప్రధాన అనుచరుడు గెద్దం రామ్ నవీన్ ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 11 ప్యాకెట్లలో 22 కిలోల గంజాయిని, 138 గ్రాముల బంగారం, 20 తులాల వెండి, 45 వేలు నగదు, మూడు కత్తులు, మూడు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. వీటితోపాటు స్కూటీని మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేయడం జరిగింది. వీరిద్దరిని మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ రౌతు మల్లేష్ చిన్నప్పటినుండి అత్యంత ప్రమాదకరమైన నేర ప్రవృత్తి కలిగినవాడని అన్నారు. ఇటీవల నర్సీపట్నంలో కూడా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడంతో పాటు కొన్ని వాహనాలను దగ్ధం చేయడం, పోలీస్ వాహనంపై కూడా దాడి చేయడం తెలిసిన విషయమే అన్నారు. అయితే ఇతనిపై ప్రస్తుతం వివిధ జిల్లాలలో 66 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఇతనిపై గాజువాక పోలీస్ స్టేషన్ లో గుమ్మాని షీట్ ఓపెన్ చేశారని తెలిపారు. అయితే ఇటీవల నర్సీపట్నంలో విధ్వంసానికి పాల్పడిన తర్వాత పరారీలో ఉన్నాడని, వేషం మార్చుకొని తిరిగాడని అన్నారు. నేర విభాగం హెడ్ కానిస్టేబుల్ అప్పలరాజు కృషి వల్ల మల్లేష్ ను గుర్తించగలిగామని తెలిపారు. మల్లేష్ కదలికలు తెలిసిన తర్వాత టౌన్, రూరల్ పోలీసులంతా చాకచక్యంగా వ్యవహరించి మల్లేష్ ను, అతని ప్రధాన అనుచరుడు రామ్ నవీన్ ను పట్టుకున్నామని తెలిపారు. పాత నేరస్తులు ఇద్దరిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా సూచన మేరకు రివార్డుతోపాటు, ప్రత్యేక అభినందనలు తెలిపారు. మీడియా సమావేశంలో డిఎస్పి తో పాటు ట్రైనింగ్ డిఎస్పి చైతన్య, రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ సిఐ గోవిందరావు, ఎస్సైలు ఉమామహేశ్వరరావు, జె. రమేష్, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు మరియు టౌన్ రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.

## " మహిళలు అన్ని రంగాల్లో సమానమే"""





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 3 :-** ఈ నెల మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారత్, చింతపల్లి పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలో నిర్వహించడం జరిగింది "లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో మరియు పితృస్వామ్య నిబంధనలను సవాలు చేయడంలో పురుషుల అవసరము" అనే అంశము పైన జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్లు డిగ్రీ కాలేజీ విచ్చేసి వ్యాసరచన పోటీలను ప్రారంభించారు. ఈ వ్యాసరచన పోటీలను కళాశాల ఆంగ్ల అధ్యాపకులు అయినా డాక్టర్ కేజియా, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీమతి పావని గార్లు పర్యవేక్షించారు ఈ వ్యాసరచనపోటీలలోకళాశాల విద్యార్థినీ విద్యార్థులు 65 మంది పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయవిజేతలుగాఎన్నిక చేసివారికిసబ్ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మరియు వెంకటరమణ చేతులు మీదుగా బహుమతులు అందజేసారు.అదేవిధంగా ఈ వ్యాసరచన పోటీల్లో బెస్ట్ పెర్ఫార్మన్స్ కీ మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయినటువంటి డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ వి రమణ, రవీంద్ర, పావని, భానుమూర్తి, లావణ్య, నాయక్ , శ్రీ జగదీష్ బాబు గార్లు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## అనధికారికంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత



**గాజువాక పెన్ పవర్ మార్చి 03:**పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయూతనందించాలని ఉద్దేశంతో పిడిఎఫ్ సిస్టం ద్వారా రూపాయికే కిలో బియ్యం పంపిణీ చేయడం దేశం మొత్తం హర్షించదగ్గ విషయం. కొందరు స్వార్థపరులైన వ్యాపారులు పేదల బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని మారు బేరం అధిక ధరలకు అమ్ముకుంటూ రెండు చేతుల లక్షలో ఆర్జిస్తున్న వైనం తెలిసినదే సివిల్ సప్లై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నప్పటికీ విశాఖపట్నం జిల్లాలో ఏ ప్రాంతంలో చూసిన ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతంలో బియ్యం అక్రమ రవాణా యదేచ్ఛగా రవాణసాగుతూ ఉండడం కోసమెరుపు. దీనిని అరికట్టలేకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు తాజాగా ములగాడ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో గెంబలి దినేష్ 380 కేజీలు పేదల బియ్యాన్ని అనధికారికంగా ఒక గోడౌన్లో నిలువ చేశాడు. పూర్తి సమాచారం అందుకున్న సర్కిల్ 3 సివిల్ సప్లై అధికారులు చెకింగ్ ఇన్స్పెక్టర్ పద్మ, రవికుమార్ గోడౌన్ పై దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 380 కేజీలు పేదల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై అపరాధ రుసుం తో వదిలివేయడంతో యదేచ్ఛగా అక్రమ బియ్యం వ్యాపారం రవాణా సాగుతుందని దోషులను కఠినంగా శిక్షించిన ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు తమ భావనను వ్యక్తపరుస్తున్నారు

## మహాకుంభమేళాపవిత్ర అమృత పుణ్య స్నానాలు ఆచరించిన ఉల్లి సీతారాం

విశాఖరూరల్ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి



**చింతపల్లి,పెన్ పవర్ మార్చి03:**అల్లూరి జిల్లా విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం
వారి కుటుంబ సమేతంగా వారణాసి పుణ్య క్షేత్రాలు దర్శించుకున్నారు
ఉల్లి సీతారాం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా భక్తజనంతో కిక్కిరిసిపోయిందని ఆయన కొనియాడారు ఇలాంటి అవకాశం నాకు మా కుటుంబసభ్యులకు రావడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. కొన్ని కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించినట్టు మహా కుంభమేళా ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ఉత్సవం అధ్యాత్మిక పరిమళలు వెదజల్లే మహోత్తర సమ్మేళనం అని,144 ఏళ్లకొకసారి వచ్చే అధ్యాత్మిక సమ్మేళనం అని ఆయన అన్నారు.ఆహ్వానం లేకుండానే కోట్లాదిమంది హాజరయ్యే వేడుక అని భారతీయ ఆద్యాత్మికతకు,ఆత్మకు ప్రతిరూపంకంగా భావించే మహా కుంభమేళాకు భారత దేశం హిందూసమాజానికి ప్రత్యేకమైనదని ఆయన వివరించారు.జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ముందుకు వెళ్లాలని,ఆయన ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ స్వామి వారిని మొక్కుకున్నారు. భారతదేశ చరిత్రలో కుంభమేళాకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని ప్రయోజరాజ్ నిర్వహించనున్న ఈ మహా కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులకు, సాధువులకు,ఒక పెద్ద ఆధ్యాత్మిక సదస్సుగా నిలుస్తుందని ఈ మహా కుంభమేళాకు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని చెప్పారు ఈ మహా కుంభమేళాను ఆదిశంకరాచార్యులు ప్రారంభించారని తెలిపారు గిరిజన ప్రాంత ప్రజలపై ఆ స్వామి వారి యొక్క ఆశీస్సులు ఉండాలని గిరిజన ప్రజానీకంకి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు స్వామి వారి విశిష్ట భక్తి తెలుపుతూ ఖగోళ శాస్త్రం ప్రకారం కుంభం అనేది ఒక రాశిని సూచిస్తుందని,ఈ రాశిలో కుంభమేళాను నిర్వహిస్తారని,సూర్యుడు, బృహస్పతి సంచారం ఆధారంగా ఈ కుంభమేళా తేదీలు నిర్ణయిస్తారు అని తెలిపారు.సూర్యుడు, బృహస్పతి సింహరాశిలో ఉన్నప్పుడు నాసిక్ త్రయంబకేశ్వర్లో కుంభమేళా నిర్వహిస్తారు అని అన్నారు. సనాతన ధర్మన్ని రక్షించడం హిందూ యొక్క బాధ్యత అని ధర్మో రక్షతి రక్షిత అని వివరణ ఇచ్చారు.మన మతాన్ని గౌరవించడం మన సంప్రదాయం అని పర మతాన్ని ప్రేమించాలని అన్నారు.కులాలకు మతాలకు అతీతమైన పార్టీ జనసేన పార్టీ అని జనసేన పార్టీ స్థాపన నుండి జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒక సిద్ధాంతం కులాలను మతాలను కలిపే ఆలోచన విధానం అని అన్నారు.హిందూ సాంప్రాదాయ్యాన్ని ప్రేమిస్తాను పరమతాన్ని గౌరవిస్తానన్నారు. కులాలకు మతాలకు అతీతంగా కుటుంబ సభ్యులుగా ముందుకు వెళ్ళి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర ప్రజానికానికి పిలుపునిచ్చారు.

# అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 3 :** టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రాపర్టీ రూమును తనిఖీ చేసి, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. గంజాయి సేవించే వారి సమాచారాన్ని సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సీసీటీవీ కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసి ట్రాఫిక్ రద్దీని వీక్షించి అధికారులకు సూచనలు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై గట్టిగా చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు మరియు చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రస్తుత నడవడికపై నిఘా పెట్టాలని తెలిపారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి, పగలు గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, టౌన్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు (మహిళా పోలీస్‌లు) స్థానిక పోలీసులతో కలిసి స్కూల్స్, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు భద్రత నియమాలు తదితర అంశాలపై విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణతో కలిసి నాలుగు రోడ్ల జంక్షన్, పెరుగు బజారు, సుంకరమెట్ట జంక్షన్ సందర్శించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ టీ.వి.విజయకుమార్, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ, ఎస్ఐలు ఈశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయ స్థానాలు

**62 డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.6.20 లక్షల జరిమానా**

**మద్యం సేవించి పట్టుబడితే రూ. 10వేలు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయ స్థానాలు**

**ఒక్క రోజునే 62 డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.6.20 లక్షలు జరిమానగా విధించిన ఎ.జె.ఎఫ్.సి.ఎం. కోర్టు న్యాయమూర్తి**

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 3 :**మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడి తే.నేరాన్ని న్యాయ స్థానాలు తీవ్రమైన పరిగ ణించి, ఇటీవల కాలంలో వాహనదారులు ఒక్కో క్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తున్నారని జి ల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 3న తెలిపారు.
జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయ నగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యం లో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహ నా లు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి,మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 62 కేసులు నమోదు చేసారన్నారు. పట్టుబడిన వాహనదా రులను మార్చి 3న విజయనగరం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా, ఎ.జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ బి.రమ్య ఒక్కొక్క రికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.6.20 లక్ష లను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్ తెలిపారు.మద్యం మత్తులో వాహ నాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కార కులవుతున్నారన్నారు.ఈ తరహా వాహనదారు లను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియం త్రించేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మ ద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## మహిళా దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు.

సి ఐ, ఎస్ ఐ చేతుల మీదుగా బహుమతులు అందజేత.



**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 3:**
మండలంలోని పోలీసుశాఖ ఆధ్వర్యంలో పలు బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ , ఎస్ ఐ కిషోర్ వర్మల తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో బాలికలకు ఎస్సే రైటింగ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ... ఉన్నత పాఠశాల స్థాయి నుంచే భవిషత్ ప్రణాళికలతో మంచి ప్రాధాన్యత కలిగిన చదువులతో ఎదగాలని ఆయన అవగాహన కల్పించారు. హెచ్ ఎం లు, సహోపాధ్యయులు తదితర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి. ఒకరికి తీవ్ర గాయాలు.




**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 3:** బైక్ అదుపు తప్పి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడక్కడే మృతి చెందగా వెనుక నున్న మహిళా కు తీవ్ర గాయాలైయ్యాయి. ఈ మేరకు కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చింతపల్లి మండలం వేన%శీ% గ్రామానికి చెందిన ( మృతుడు) పాంగి భానుచందర్, అనే వ్యక్తి తన భార్య జ్యోతి తో కలిసి డౌనూరు మీసేవ లో కార్డు మార్పించుకునేందుకు సోమవారం ఉదయం వేళలో వారిద్దరు బైక్ పై వస్తుండగా, డౌనూరు సమీపంలో నిమ్మలప్పాలెం గ్రామం దగ్గర బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు బైక్ తో ఢీ కొట్టారు. దీంతో బైక్ డ్రైవ్ చేసే భానుచందర్కింద పడిపోవడంతో అతనికి తలకు బలమైన గాయాలు అయి అక్కడక్కడే మృతి చెందినట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. వెనుక కూర్చున్న భార్య కు బలమైన గాయాలు కావటంతో ఆమె ను నర్సీపట్నం ఏరియా హాస్పటల్ కు వైద్యం కె తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.

## హైవే పెట్రోల్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి హైవే పెట్రోల్-3 పోలీసులు ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలింపు**





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ అనకాపల్లి, మార్చి 03:** అనకాపల్లి జిల్లా నేషనల్ హైవేలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు 9 హైవే మొబైల్ వాహనాలు పనిచేస్తున్నాయి. వీటి ప్రధాన లక్ష్యం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, అత్యవసర సేవలు నిర్వహించడం.జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, మార్గదర్శకంలో హైవే పెట్రోల్ పోలీస్ సిబ్బందికి ఇటీవల రోడ్డు ప్రమాదాల సందర్భంలో అత్యవసర ప్రథమ చికిత్స అందించే శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణను అనుసరిస్తూ, ఎలమంచిలి హైవే పెట్రోల్ వాహనం ఎస్జీపాలెం నుండి రేగుపాలెం వరకు నేషనల్ హైవేలో పెట్రోలింగ్ చేస్తుండగా, గరదాబా జంక్షన్ వద్ద ఓ ద్విచక్ర వాహనదారుడు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్నారు.తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రోల్-3 పోలీసులు హోంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు సహాయంతో బాధితుని కాలుకు కదలకుండా కట్లు కట్టి, రక్తస్రావం తగ్గించే చర్యలు తీసుకున్నారు. అనంతరం, సమీప ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో వాహనదారులు పోలీసుల స్పందనను ప్రశంసించారు.
పోలీస్ యూనిట్ డాక్టర్ తబస్సుం అరా హైవే మొబైల్స్ పోలీసులకు అత్యవసర సేవల శిక్షణ అందించడం ద్వారా మరింత మందికి సహాయం చేయడం అభినందనీయమన్నారు.
ప్రస్తుతం 9 హైవే మొబైల్ వాహనాలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.
జిల్లా ఎస్పీ హైవే పెట్రోల్-3 ఏ.ఎస్.ఐ ఎల్.రాజారావు, హోంగార్డు సూర్రెడ్డి పేరినాయుడు లను అభినందిస్తూ, వారి తక్షణ స్పందనకు గుర్తింపుగా నగదు పురస్కారం ప్రకటించారు. బాధితునికి ప్రాణాపాయం కలగకుండా, తక్షణమే సహాయం అందించడం అభినందనీయమని అన్నారు.






## ఈ నెల 7 తేదీన మండల సర్వ సభ్య సమావేశం.

**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 3:** ఈ నెల 7 వ తేదీన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు కొయ్యూరు ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన మండల సమావేశ మందిరంలో ఈ సమావేశం జరపనున్నట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి అన్నీ ప్రభుత్వ శాఖల అధికార్లు తమ శాఖల అభివృద్ధి నిర్వహణ పై సమగ్ర సమాచారంతో హాజరు కావాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులైన జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ లు విధిగా ఈ సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో ఈ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఈ నెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**పాడేరు,పెన్ పవర్ మార్చి 03.**అల్లూరి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా ఉమెన్ ఎంపవర్మెంట్ గూర్చి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ,సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,ఇతర జిల్లా అధికారులు సంతకాలు చేశారు.
అనంతరం సాయంత్రం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వరకు ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో సిడిపిఓలు సూపర్వైజర్లు బాలికలు కలిసి ఉమెన్ ఎంపవర్మెంట్ పై క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

## ఆంధ్రా యూనివర్సిటీలో దిశ విద్యార్థి సంఘం యూనిట్




**ఏయూ, పెన్ పవర్ మార్చి 03:**విద్యార్థి సంఘం యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులు
సోమవారం మార్చి 3న దిశ విద్యార్థి సంఘం సభ్యులు ఆంధ్రా యూనివర్సిటీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థి సంఘం యొక్క ఆవశ్యకత గురించి, ప్రత్యేకంగా ఒక స్వతంత్ర విప్లవ విద్యార్థి సంఘం యొక్క ఆవశ్యకత గురించి చర్చ గోష్టి జరిగింది. విద్యార్థుల తక్షణ సమస్యలపైనే కాక, ఆ సమస్యల మూలాలపై కూడా దిశ విద్యార్థి సంఘం పోరాడుతుందని, భగత్ సింగ్ తదితర విప్లవకారుల త్యాగాల వెలుగులో వారు కాంక్షించిన నూతన సమాజ నిర్మాణం కోసం పనిచేస్తుందని సభ్యులు వివరించారు. రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థలా కాక, అందరికీ ఉచిత, సమాన విద్య, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ వంటి డిమాండ్లతో కూడిన ఒక కామన్ మినిమం ప్రోగ్రామ్ ఆధారంగా దిశ పనిచేస్తుందని వివరించారు. దిశ లక్ష్యాలతో, ఈ ప్రోగ్రాం ఆధారంగా పనిచేయడానికి సిద్ధపడ్డవారికి సభ్యత్వం ఇచ్చారు. అనంతరం యూనిట్ ఇన్చార్జిగా ఎన్నుకోబడిన అవినాష్, అమరవీరులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల స్మృతిలో చేయబోయే కార్యక్రమాలను ప్రతిపాదించారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలతో పాటు సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ కూడా చేపట్టాలనే నిర్ణయంతో సమావేశం ముగిసింది.

## మ్యూటేషన్ల పరిష్కారంలో జాప్యం తగదు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 3:** రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన మ్యూటేషన్ల పరిష్కారంలో జాప్యం తగదని ఐటిడిఎ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు. తాళ్లబురిడి గ్రామంలో ఎఫ్‌పిఓఎల్ఆర్ (ఫేజ్ -2)ని సోమవారం సందర్శించారు. భూ సవరణలకు సంబంధించి మ్యుటేషన్ కొరకు పెట్టుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. గ్రామంలో ప్రైవేటు భూములతోపాటు గ్రామ సరిహద్దులు, నీటి వనరుల భూములు, పోరంబోకు భూములను కొలతలువేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా రైతులకు భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. రి సర్వేలో తప్పులు దొర్లకుండా పక్కగా నిర్వహించాలన్నారు. మృతి చెందిన రైతుల మ్యూటేషన్లు, న్యాయపరంగా ఎటువంటి సమస్యలు లేని భూములకు చెందిన మ్యూటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెవిన్యూ సదస్సులు, గ్రామసభల్లో వచ్చిన సమస్యలను ఆయా వీఆర్‌ఓల లాగిన్లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక భూకేసులకు సంబంధించి శిక్షణ ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై. జయలక్ష్మి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు దరఖాస్తులు ఆహ్వానం



**కొయ్యూరు, పెన్ పవర్ మార్చి 3 :** త్రిదండి చినజీయర్ స్వామి ఆశీస్సులతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సారధ్యంలో నిర్వహించు సామూహిక వివాహాలకు అర్హులైన నిరుపేద యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, టీటీడీ ధర్మ ప్రచారక్ డి పద్మరాజు తెలిపారు. వివాహ బంధంతో ఒకటవలనుకునే నిరుపేద యువకులకు కల్యాణ యోగం కల్పిస్తూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆశీస్సులతో ఏజెన్సీ ప్రాంతంలో ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ పూర్తి సహాయ సహకారాలతో సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సామూహిక వివాహ కార్యక్రమం ద్వారా వివాహం చేసుకునే వధూవరులకు నూతన వస్త్రాలు, మధుపర్కాలు, కాలిమెట్టెలు, తలంబ్రాలు, పూలదండలు కర్పూరదండ లను సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. సామూహిక వివాహాలకై దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పురుషులు 21 సంవత్సరాలు స్త్రీలు 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఇరు కుటుంబీకుల అంగీకారంతో వివాహం చేసుకునే వారై ఉండాలని అందుకు వీలుగా తల్లిదండ్రులు అత్తమామల అంగీకారంతో వధూవరుల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 200 జంటలకు వివాహం జరిపించాలనే సంకల్పంతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక వివాహాలను చిన జీయర్ స్వామి ఆశీస్సులతో ఏప్రిల్ నెలాకరున నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు తో పాటు పూర్తి సమాచారానికై డి పద్మరాజు (నాని ) కాకరపాడు 7382273833, పల్లి లోవరాజు రామన్నపాలెం 8367082887, సెగ్గే సన్యాసిరావు, తాటిమానుపాలెం 9014294500 లను సంప్రదించాలని వారు కోరారు.

## బ్లూ ఫ్లాగ్ గుర్తింపులో అప్రమత్తంగా ఉండాలి

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న గంటా**



**భీమిలి,పెన్ పవర్, మార్చి 3.** :రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణలో చోటు చేసుకున్న పొరపాట్లు భవిష్యత్ లో పునరావృతం కాకూడదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అ సెంబ్లీ జీరో అవర్ లో ఆయన మాట్లాడుతూ దే శంలోని 10 బ్లూ ఫ్లాగ్ బీచ్ లలో ఒకటైన రుషి కొండ బీచ్ ను సెలవు రోజుల్లో 70 వేల నుంచి లక్ష మంది టూరిస్టులు సందర్శిస్తారని తెలిపా రు. బీచ్ లో సీసీ కెమెరాలు, పారిశుద్ధ్యం, సె క్యూరిటీ, పార్కింగ్ వంటి ప్రమాణాలు సరిగా లేనందున బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తాత్కాలికంగా రద్దయ్యిందన్న వార్త ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. గుర్తింపు రద్దవడం వల్ల రుషికొండ బీచ్ కు టూరిస్టుల సందర్శనపై ప్రభావం పడు తుందన్నారు. టూరిజం శాఖ దిద్దుబాటు చర్య లు చేపట్టినప్పటికీ, ఇలా ఎందుకు జరిగింది, బాధ్యులు ఎవరు అనేది గుర్తించి చర్యలు తీసు కోవాలని కోరారు. బ్లూ ఫ్లాగ్ కమిటీ గుర్తింపు పునరుద్ధరించేలా బీచ్ లో ప్రమాణాలను పాటిం చాలని, బ్లూ ఫ్లాగ్ గుర్తింపు విషయంలో అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. టూరిజం, ఐటీ విశాఖ అభివృద్ధికి రెండు కళ్లని గంటా చెప్పారు.

## మరొక్కసారి మానవత్వం చాటుకున్న కిల్లో రాజన్

- ఏజెన్సీలో ప్రజాసేవకి ఆదర్శ ప్రాయంగా నిలిచిన బి.సి.వై పార్టీ కిల్లో రాజన్



**పాడేరు,పెన్ పవర్ మార్చి 03.** అల్లూరి జిల్లా అరుకు నియోజవర్గం పెదబయలు మండలం బొంగరం పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో నిన్న రాత్రి 9:30 గంటలకు ప్రాంతంలో నాలుగేళ్ల బాబు ఆరోగ్యం బాగోలేక కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ని సంప్రదిస్తే సరైన
సమయానికి అంబులెన్స్ అందుబాటులో రాకపోవడం వల్ల కుటుంబ సభ్యులు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో బి.సి.వై పార్టీ ఇంచార్జ్ కిల్లో రాజన్ కి సమాచారం చేయడంతో వెంటనే స్పందించి తన ఆరోగ్యం బాగోలేనప్పటికీ హుటాహుటిన తన సొంత బొలెరో తో బాధిత కుటుంబం ఇంటికి చేరుకొని ఆ బాబుని తీసుకొని తన బొలెరో లో తానే డ్రైవ్ చేసుకొని పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు ఆ సమయంలో జిల్లా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఎమర్జెన్సీ వైద్యం అందే విధంగా హాస్పటల్ సిబ్బందితో కిల్లో రాజన్ మాట్లాడారు. అనంతరం స్థానిక వైద్యులు ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా చూసుకొని ఉన్నత వైద్యం కోసం ఆ రాత్రే పాడేరు నుంచి వైజాగ్ కే.జి.హెచ్ కి తరలించారు.
సమాచారం అందిన వెంటనే స్పందించిన కిల్లో రాజన్ కి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని బాధితులు తెలిపారు. పాడేరు జిల్లా ఆసుపత్రి నుంచి ప్రథమ చికిత్స కోసం వైజాగ్ కే.జీ.హెచ్ కు తీసుకు వెళ్తున్న తరుణంలో మార్గం మధ్యలో ఆ బాబు చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న కిల్లో రాజన్
ఇంత కష్టపడినప్పటికీ బాబు ప్రాణాలు కాపాడుకోలేకపోయానని రాజన్ బరువైన దుఃఖ స్వరంతో అ బాబుకి కన్నీటి వీడ్కోలు తెలియజేశారు.

## రోడ్డు పనులపై నివేదిక ఇవ్వండి

- అటవీశాఖాధికారులకు
- ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశం




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం, మార్చి 03:** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోకొండ శిఖర చిన్నకోనల తదితర గ్రామాలరోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అధికారులు సహకరించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు. రోడ్డు పనులను అటవీశాఖాధికారులు ఆటంకపరుస్తున్నారంటూ గిరిజనుల నిరసన చేపట్టిన విషయమై వచ్చిన పత్రికా కథనాలపై కమిషన్ చైర్మన్ శంకరరావు స్పందించారు. అనంతగిరి మండలం నాన్ షెడ్యూల్ రొంపల్లి పంచాయతీ పరిధి కొండ శిఖర గ్రామాలైన చిన్నకోనల, భూరిగా, వనిజతో పాటు ఎన్ ఆర్
పురం పంచాయతీ పరిధి మరో ఐదు గ్రామాలకు రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం తెలుపుతోందంటూ చిన్న కోనల, వనిజ గ్రామాల వద్ద గిరిజనులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆయా రోడ్లకు నిధులు మంజూరు , తదనంతరం అటవీశాఖ అభ్యంతరాలపై కమిషన్ కు నివేదిక సమర్పించాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. గిరిజనుల జీవనానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అలసత్వం వహించరాదన్నారు.

# మద్యం, డ్రగ్స్ మరియు గంజాయికి అలవాటుపడి





- బంగారు జీవితాలను చీకటిమయం చేసుకుంటున్న యువత
- డీ-అడిక్షన్ కేంద్రాలకు అవసరమైన సహకారాన్ని అందిస్తాం
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్మద్యం, డ్రగ్స్ మరియు గంజాయికి అలవాటుపడి జిందల్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 03** :మద్యం, డ్రగ్స్ మరియు గంజాయికి అలవాటుపడి, బంగారు జీవితాలను చీకటిమయం చేసుకుంటున్న యువతను ఆయా అలవాట్లు నుండి దూరం చేసి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా పోలీసుశాఖ కృతనిశ్చయతంతో పని చేస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 3న అన్నారు. విజయనగరం జిల్లా కేం ద్రం ప్రభుత్వ సర్వజనుల ఆసుపత్రి కేంద్రంలోని డీ-అడిక్షన్ సెంటరు,ఎన్.జి.ఓ. ఆ ధ్వర్యంలో బాబామెట్టలో నడుపుతున్న విముక్తి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఇటీవల కాలంలో మద్యం, డ్రగ్స్, గంజాయికి అలవాటు పడిన వ్యక్తులు పట్టుబడుతున్నారని, వారిని డీ-అడిక్షను సెంటరులో జాయిన్ చేస్తే, వారికి స్వస్థత చేకూర్చేందుకు ఎటువంటి చికిత్స అందిస్తారన్న విషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నామన్నారు. డీ-అడిక్షను సెంటరు పూర్తి స్థాయిలో పని చేసేందుకు కావాల్సిన మౌలిక వసతులు, సిబ్బంది కొరత గురించి వైద్యశాఖ అధికారులతో చర్చించామన్నారు. డీ-అడిక్షను సెంటరుకు అవసరమైన సహకారాన్ని, ప్రోత్సా హాన్ని అందించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. డ్రగ్స్ కు, మద్యంకు తీవ్రంగా అలవాటుపడిన వ్యక్తుల ప్రవర్తన కూడా చాలా తీవ్రంగా ఉంటుందని, వారికి నిర్బంద వైద్యంను అందించేందుకు కావాల్సిన మౌలిక వసతులు డీ-అడిక్షను సెంటరులో ప్రస్తుతం లేవన్నారు. అదే విధంగా వారు చెడు వ్యసనాల నుండి బయటపడేందుకు రిక్రియేషను ఏక్టివిటీ స్ నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పరిష్కార మార్గాలను త్వరలో నే చూపేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్లుకు బానిసలుగా మారిన వ్యక్తు లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సి లింగు నిర్వహించి, వారి వ్యసనం యొక్క తీవ్రతను బట్టి డీ-అడిక్షన్ సెంటరులో చేర్చుకోవడం జరుగుతుందని,వైద్యులు జిల్లా ఎస్పీకి తెలిపారు. ఈ చెడు అలవాట్లు నుండి వారిని దూరం చేసేందుకు ప్రతీ రోజూ యోగతో దిన చర్యను ప్రారంభిస్తామని, వారికి మందులను, కౌన్సిలింగు, భోజన వసతులను ఉచితంగా అందిస్తున్న ట్లుగా వైద్యులు తెలిపారు. డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి అలవాట్లు నుండి బయటపడేందుకు వ్యసనపరులకు వారి కుటుంబ సభ్యుల
సహకారం చాలా అవసరమని వైద్యులు జిల్లా ఎస్పీకి వివరించారు. అనంతరం, డీ-అడిక్షను సెంటరులో చికిత్సపొందుతున్న వారితో జిల్లా ఎస్పీ మమేకమై, వారికి అందుతున్న వైద్యం, భోజనం, ఇతర వసతులు గురించి జిల్లా ఎస్పీ
వకుల్ జిందల్ అడిగి తెలుసుకున్నారు. ఆసుప త్రి ఔట్ పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పోలీ సు ఔట్ పోస్టును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించి, ఔట్ పోస్టు సిబ్బంది పని తీరును పరిశీలించారు. ఔట్ పోస్టులో పని చేసే పోలీసు సిబ్బంది విధిగా యూనిఫాం ధరించాలని, ఆసు పత్రి పరిసరాల్లో ఏ చిన్న శాంతిభద్రతల సమస్య తలెత్తినా




వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసు సిబ్బంది పని తీరును అధికారులు తరుచూ పర్యవేక్షించాలని,వారు నిర్వహించాల్సి న విధులు గురించి పూర్తి స్థాయిలో బ్రీఫ్ చేయా లని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీ నివాసరావు, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెం డెంట్స్ డా.ఎం.శివ శ్రీధర్, డా.పి.ఎ.రమణి, వి ముక్తి పిఓ వై.కాళి ప్రసాద్, సైక్రాటిటీస్ డా. హేమంత్ మాధవ్, డా.జి.బిందు, కౌన్సిలర్ విజయ నిర్మల, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఎస్.శ్రీనివాస్, సూరి నాయుడు మరి యు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లక్కబొమ్మల తయారీలో కొత్త డిజెన్లు రూపొందించాలి







**అంతర్జాతీయంగా పోటీని ఎదుర్కొనేలా కొత్త డిజైన్స్ రూపకల్పనకు అవసరమైన శిక్షణ**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి/ఎలమంచిలి, మార్చి03:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లక్కబొమ్మల తయారీలో కొత్త డిజెన్లు రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఏటికొప్పాక లక్కబొమ్మల తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు సోమవారం సందర్శించారు. లక్కబొమ్మల తయారీని పరిశీలించి, హస్త కళాకారులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు.

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు లక్కబొమ్మల తయారీ విధానం, వాడే ముడిపదార్దాలు, ఉపయోగించే రంగులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడుగగా బొమ్మల తయారీకి అవసరమైన అంకుడు కర్ర అవసరం మేరకు లభ్యం కావడంలేదని, సాగును పెంచి, ఫారెస్ట్ డిపార్టుమెంటు ద్వారా డిపో ఏర్పాటు చేసి అందించాలని, వారి వ్యాపారాభివృద్ధికి ఋణసదుపాయం, నైపుణ్య శిక్షణ అందించాలని కళాకారులు కోరారు.

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా దేశరాజధాని డిల్లీలో జరిగిన పరేడ్ లో జిల్లాకు చెందిన లక్కబొమ్మల ధీమ్ తో కూడిన శకటం ప్రదర్శించబడటం మరియు మూడవ స్థానంలో విజేతగా నిలవడం జిల్లాకు దక్కిన గౌరవమని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రపతి భవన్ లో లక్కబొమ్మల స్టాల్ ఏర్పాటు చేయనుండడం గర్వకారణమని తెలిపారు. లక్కబొమ్మల ఉపాధి రంగాన్ని పోత్సహించేందుకు, అంతర్జాతీయంగా పోటీని ఎదుర్కొనేలా కొత్త డిజైన్స్ రూపకల్పనకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. హస్తకళానైపుణ్యం ద్వారా లక్కబొమ్మల తయారీ రంగానికి, జిల్లాకు మంచి పేరు తెస్తున్న కళాకారులను జిల్లా కలెక్టరు అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి కె.శచీదేవి, తహశీల్దారు వరహాలు, ఇతర అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

# దీపం 2 పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయండి





**- అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,పాడేరు మార్చి 03 :** దీపం 2 పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. దీపం పథకంలో గ్యాస్ సరఫరాదారులు అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం ఐటిడిఏ పి. ఓ లు, సబ్ కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులు, గ్యాస్ కంపెనీలు, గ్యాస్ పంపిణీ దారులతో దీపం 2 పథకం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లబ్దిదారులు గ్యాస్ తీసుకున్న తరువాత 48 గంటల్లో లబ్దిదారుల ఖాతాలో నగదు చెల్లింపుల జమ చేయాలని స్పష్టం చేసారు. ఉచిత గ్యాస్ పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. గ్యాస్పంపిణీలో అవక తవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ గ్యాస్ డెలీవరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని లబ్దిదారుల నుండి గ్యాస్ కు అదనపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాన్ ఏజెన్సీ పరిధిలో 15 కిలోమీటర్ల వరకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయాలని చెప్పారు. 15 కిలో మీటర్లు దాటితే రూ.30లు రవాణా చార్జీలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు ఉచిత గ్యాస్ నగదు 48 గంటల్లో జమ కాకపోతే టోల్ ఫ్రీ నంబరు 14400 లేదా 1967 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ నంబర్లను అన్ని గ్యాస్ ఏజెన్సీలో ప్రదర్శించాలని సూచించారు. జిల్లాలో దీపం 2 పథకంలో 11433 కనెక్షన్లలో 61 కనెక్షన్లు వినియోగంలో లేవని అన్నారు. వాటికి ఇకెవైసీ చేసి వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు. అదనపు వసూళ్లు చేస్తే గ్యాస్ ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అర్హులైన లబ్దిదారులందరకి ఇకెవైసీ చేయాలన్నారు. లబ్దిదారులకు గ్యాస్ డెలీవరీ బాయ్స్ ఇకెవైసీ చేయాలన్నారు. లేదా మీ సేవా కేంద్రాలలో ఇకెవైసీ చేయించుకోవాలని స్పష్టం చేసారు. ఈ సమావేశం పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ (పర్చువల్) జిల్లా పౌర సరఫరాల అధికారి బి. గణేష్, ఐ ఓసీ, హెచ్పిసిల్ అధికారులు, గ్యాస్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భారత స్టాక్ మార్కెట్ కు ఏమైంది

**ముంబై,, మార్చి 3, పెన్ పవర్:**
భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో బీఎస్ఈ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఐఇఎ ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ ఊ అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, ఎఇచీ, ఖీఖీ కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది.గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో
సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. డిసెంబర్ నెలలో సెన్సెక్స్ 1,663.78 పాయింట్లు లేదా 2.08 శాతం పడిపోయింది. నిఫ్టీ 486.3 పాయింట్లు అంటే 2.01 శాతం క్షీణించింది. జనవరి నెలలో క్షీణత కాలం కనిపించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ గణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు. కానీ ఆర్థిక వృద్ధి మందగించడం, ఆదాయాలు బలహీనంగా ఉండటం, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది.భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని ఔాఅ డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి. ఓూఅఎ ఆసియా మాజీ జపాన్ సూచీ 1.21 శాతం పడిపోయింది. వాల్ స్ట్రీట్‌లో ఎన్విడియా బలహీన ఫలితాల తర్వాత ఈ క్షీణత వచ్చింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగా-క్యాప్ కంపెనీలతో సహా ఎన్విడియా ఆదాయ నివేదిక తర్వాత ంఎ స్టాక్‌లు కూడా అమ్ముడయ్యాయి. ఈ కథనం రాసే సమయానికి, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.2 శాతం పడిపోయింది. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, టెక్ మహీంద్రా, ఎంఫసిస్ అత్యధికంగా 4.5 శాతం వరకు నష్టపోయాయి.ఇది కాకుండా, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే నిర్ణయం కారణంగా మార్కెట్లో అనిశ్చితి నెలకొంది. కెనడా, మెక్సికో నుండి దిగుమతులపై 25 శాతం సుంకాన్ని డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఇది మార్చి 4 నుండి అమల్లోకి వస్తుంది. దీంతోపాటు, ట్రంప్ చైనా వస్తువులపై 10 శాతం సుంకం విధించారు. యూరోపియన్ యూనియన్ నుండి వచ్చే సరుకులపై 25 శాతం సుంకం విధిస్తానని హామీ ఇచ్చారు. దీని కారణంగా మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది.భారత స్టాక్ మార్కెట్ పతనంలో చైనా పాత్ర కూడా ముఖ్యమైనది. గత నెలలో తీవ్ర క్షీణత తర్వాత చైనా మార్కెట్లో పెట్టుబడులు పుంజుకున్నాయని బోఫా సెక్యూరిటీస్ తెలిపింది. కాగా, భారత మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడులు రెండేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అక్టోబర్ 2024 నుండి, భారతదేశ మార్కెట్ క్యాప్ 1 ట్రిలియన్ డాలర్లు తగ్గింది. అయితే చైనా మార్కెట్ క్యాప్ 2 ట్రిలియన్ డాలర్లు పెరిగింది. నిఫ్టీలో 1.55 శాతం క్షీణతకు భిన్నంగా, చైనా హ్యాంగ్ సెంగ్ సూచీ కేవలం ఒక నెలలోనే 18.7 శాతం పెరిగింది. మార్కెట్ ప్రస్తుతం దిద్దుబాటు స్థితిలో ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి ఏదైనా కొత్త పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ప్రాథమికాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, మీ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడి పెట్టండి.

## నేడు జాతీయ భద్రతా దినోత్సవం




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )
జాతీయ భద్రతా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 4న నిర్వహించబడుతుంది. భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. పారిశ్రామిక కేంద్రమైన ముంబైలో 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలమీద చర్చ జరిగింది. ప్రమాదాల పట్ల కార్మికులలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం నుండి ఒక సంస్థ అవసరమని ఆ సభలో పాల్గొన్నవారు సూచించారు. 1965, డిసెంబరు నెలలో ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక భద్రత తొలి సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఇతర సంస్థల పాల్గొని జాతీయ, రాష్ట్రస్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు. 1966, మార్చి 4న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతామండలి ఏర్పడింది. మండలి ప్రారంభమయిన మార్చి 4న ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా దినోత్సవం జరుపబడుతుంది.
ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్ధారించుకునేలా చేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. జాతీయ భద్రతా దినోత్సవం నిర్వహణ బాధ్యతను నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీసుకుంటుంది.
భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. పని వద్ద మరియు దాని చుట్టూ ఉన్న కమ్యూనిటీలలో భద్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.
జాతీయ భద్రతా దినోత్సవం/భద్రతా వారోత్సవాల ప్రచారం ద్వారా అన్ని రంగాలలో భద్రతా అవగాహనను వ్యాప్తి చేస్తారు.

## ప్రజల చేతిలోనే ఆరువేల కోట్లు

**ముంబై,, మార్చి 3, పెన్ పవర్:** నకిలీ కరెన్సీ, అసాంఘిక శక్తుల చేతుల్లో భారీగా నగదు నేపథ్యంలో కేంద్రం 2000 రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ.2 వేల నోట్లు ముద్రించింది. అయితే ఈ నోట్లు కూడా అక్రమాలకు కారణం అవుతుండడం, బ్లాక్ చేస్తుండడంతో 2023, మే 19న రూ.2 వేల నోట్లు ఉప సంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నోట్లు ఉన్నవారు బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలని తెలిపింది. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లలో 98.18% (అంటే దాదాపు రూ. 3.49 లక్షల కోట్లు) బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. అయితే, ఇంకా ప్రజల వద్ద రూ. 6,471 కోట్ల విలువైన రూ. 2 వేల నోట్లు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది.
మొత్తం విలువ (మే 19, 2023 నాటికి): రూ. 3.56 లక్షల కోట్లు
తిరిగి వచ్చిన విలువ (మార్చి 1, 2025 నాటికి): రూ. 3.49 లక్షల కోట్లు (98.18%)
ప్రజల వద్ద మిగిలిన విలువ: రూ. 6,471 కోట్లు
ఈ రూ. 2 వేల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీగా (లీగల్ టెండర్) కొనసాగుతున్నాయి. అంటే, వీటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చు లేదా బ్యాంకుల్లో జమ చేయవచ్చు. ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐ 19 ఇష్యూ ఆఫీసులలో జమ చేయవచ్చు లేదా ఇండియా పోస్ట్ ద్వారా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపి తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయించుకోవచ్చు.రూ.2 వేల నోట్లు ఉప సంహరణ తర్వాత నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించింది. తర్వాత అక్టోబర్ 7 వరకు గడువు పొడిగించింది. ఆ తర్వాత ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే నోట్లు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఇప్పటికీ నోట్లు ఉన్నవారు రిజర్వు బ్యాంకు రీజినల్ ఆఫీసుల్లో లేదా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపాలని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్పూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గౌహతి, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లఖన్‌పూర్, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీ ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు.

## కాసులు కురిపిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లు




**హైదరాబాద్, మార్చి 3, పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా ఆర్టీఏకు ఒక్కరోజే 37 లక్షలకుపైగా ఆదాయం వచ్చింది. టీజీ 07 పి 9999 రిజిస్ట్రేషన్ నెంబర్‌కు 9 లక్షల 87 వేల అత్యధిక ధరకు పలికింది. ఫిలిం స్టార్లు, డబ్బున్న బడ వ్యాపారులు, పెద్ద పెద్ద కంపెనీలు ఫ్యాన్సీ నెంబర్లను ఇష్టపడటం మనం చూస్తుంటాం. ఇప్పుడు ఫ్యాన్సీ నెంబర్ల కోసం మధ్య తరగతి వాళ్లు కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.తమ వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్లు ఉంటే రేసెల్లో కూడా మంచి ధర వస్తుందని ఆలోచన చేస్తుంటారు.మణికొండలోని రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఆఫీస్‌కు ఒక్కరోజులోనే 37 లక్షల 29,690 రూపాయల ఆదాయం వచ్చింది. అది కూడా ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా. స్వతహాగా ఫ్యాన్సీ నెంబర్ల కోసం జనం ఎగబడుతూ ఉంటారు. సెంటిమెంట్, జాతకరీత్యా, పేరు బలంతో ,సంఖ్యాబలంతో తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు తమకు కావాల్సిన సిరీస్‌లో తీసుకోవడం సాధారణంగా చూస్తూ ఉంటాం. అయితే ఆ నెంబర్లు ఫ్యాన్సీగా ఉంటే వాటికి అత్యధిక డిమాండ్ ఉంటుంది. కేవలం వాహనాలకే కాదు మొబైల్ నెంబర్లలో కూడా ఫ్యాన్సీ నెంబర్ల కోసం ఎక్కువ డబ్బు చెల్లించి కొనుగోలు చేస్తుంటారు. అయితే మణికొండ లో ఉన్న రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఆఫీస్ కి రోజు నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్లు వేలంపాట లో అంత ధరను వచ్చి పడిందియొక్క టీజీ 07 పి 9999 నెంబర్ నీ ముప్పు ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కొనుగోలు చేసింది. వేలంలో పాల్గొన్న ఈ సంస్థ ఆ నెంబర్ కి ఏకంగా 9,86,999 రూపాయలను వేలంలో పాడి సొంతం చేసుకుంది. ఆ తర్వాత క్రమంలో టీజీ 07 ఆర్ 0009 అనే నెంబర్ నీ కే ఎల్ ఎస్ ఆర్కిన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ అనే సంస్థ 7.50 లక్షలకు వేలంపాటలో దక్కించుకుంది. ఇది మాత్రమే కాదు మొత్తం మణికొండలో 106 మంది ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాటలో పాల్గొన్నారు. ఈ ఫ్యాన్సీ నెంబర్ లు కొంతమందికి సెంటిమెంట్ అయితే మని కొంత మందికి హోదా కోసం కొనుగోలు చేస్తుంటారు.

# బెంగళూరు కేంద్రంగా వైసీపీ పాలిటిక్స్



**విజయవాడ, మార్చి 3, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీలో చేరికలకు అంతా సిద్ధమయినట్లు తెలిసింది. సీనియర్ నేతలు ఎక్కువ మంది వైసీపీ వైపు చూస్తున్నారు. ప్రధానంగా జగన్ కూడా తన కుటుంబ సభ్యుల రాజకీయంగా దూరం కావడంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా భావించే వారిని పార్టీలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. అది ప్రజల్లో మంచి సంకేతాలను పంపుతుందని, తనకు నైతికంగా బలం పెరుగుతుందని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెరగకపోయినప్పటికీ శాసనసభ స్థానాలు యాభై వరకూ పెరుగుతుండటంతో సీనియర్ నేతల అవసరాన్ని గుర్తించి వారిని పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కీలక సామాజికవర్గానికి చెందిన నేతలతో జగన్ టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. కొందరు నేతలు నేరుగా బెంగళూరుకు వెళ్లి కలిసి వస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీలో చేరితే భవిష్యత్తులో అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా జగన్ హామీ ఇస్తున్నట్లు సమాచారం. కొందరు సీనియర్ నేతలు రాజకీయాల పట్ల ఆసక్తి చూపకపోయినా, వారి వారసులను పార్టీలోకి తీసుకు వస్తే కొంత వరకూ ఫలితం ఉంటుందని అంచనాలు వేసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ఆయన బెంగళూరులోనే రివ్యూ చేసుకుంటూ ఆ నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ లో వైఎస్ కు సన్నిహితులుగా ఉన్న వారు ప్రస్తుతం ఆ పార్టీలోనే ఉన్నా వారు సంతృప్తికరంగా లేరు. ఇది గమనించిన వైఎస్ జగన్ తూర్పు గోదావరి జిల్లాలోని ఒక మాజీ కేంద్ర మంత్రిని సంప్రదించినట్లు సమాచారం. సామాజికవర్గంతో పాటు క్లీన్ ఇమేజ్ ఉన్న ఆ నేతను పార్టీలో చేర్చుకుంటే అతి పెద్దదైన తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ మరింత బలపడే అవకాశముందని భావిస్తున్నారు. ఆయన కూడా తనకు ఎంపీ టిక్కెట్ కావాలని కోరగా, అందుకు జగన్ ఓకే చెప్పినట్లు తెలిసింది. ఇప్పటికే పార్టీలో చేరిన సాకే శైలజానాథ్ ద్వారా మరికొందరు కీలక నేతలను పార్టీలో చేరేలా రాయబారం నడుపుతున్నట్లు సమాచారం అందుతుంది. బెంగళూరు నుంచే అంతా రెడీ చేసుకున్న తర్వాత ఫైనల్ డే వారికి కండువా కప్పేయాలని జగన్ ఆలోచనగా ఉండవచ్చు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలను తీసుకురాగలిగితే తనను టార్గెట్ చేసిన సోదరి వైఎస్ షర్మిలకు కూడా చెక్ పెట్టవచ్చని జగన్ వ్యూహంగా ఉంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇప్పటికే వైసీపీవైపు రావడంతో పాటు ఆ పార్టీ గత మూడు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ తన పార్టీకి మొన్నటి ఎన్నికల్లో నలభై శాతం ఓట్లు వచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది. అంతా సక్రమంగా జరిగితే జగన్ జిల్లాల పర్యటనలు ప్రారంభం అయ్యే ముందు పెద్దయెత్తున చేరికలు ఉంటాయని, అందుకోసం బెంగళూరు కేంద్రంగా భారీ ప్లాన్ ను జగన్ సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి చూడాలి ఎవరెవరు ఫ్యాన్ పార్టీ వైపు వస్తారన్నది. కానీ ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లకు పైగానే సమయం ఉండటంతో ఇప్పుడే వస్తారా? మరికొంత కాలం వెయిట్ చేస్తారా? అన్నది చూడాలి.

# సూపర్ సిక్స్ సగం మందికి కట్... బడ్జెట్ కేటాయింపులపై అనుమానాలు

**విజయవాడ, మార్చి 3, పెన్ పవర్:** ఏపీలో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విపరీతంగా ప్రచారం చేశారు. ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తామని వ్యాఖ్యానించారు. కూటమినేతల మాటలు నమ్మిన ప్రజలు తమ ఓట్లు వేసి గెలిపించారు. అప్పటిదాకా అధికారంలో ఉన్న వైసీపీని ప్రతిపక్షంలోకి కూడా పంపించకుండా ఏకపక్ష తీర్పు ఇచ్చారు. 11 స్థానాలకే వైసీపీని పరిమితం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు వెంటనే జరిగిపోతుందని ప్రజలు భావించారు. కానీ ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. మరోవైపు కేంద్రంలో టీడీపీ, జనసేన ఎంపీలు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఏపీకి గత బడ్జెట్లో వరాలు కురిపించాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆగిపోయింది. ఇవి రెండు కూటమి ప్రభుత్వానికి కాస్త ఉపశమనం కలిగించాయి. ఇక ఇటీవల బడ్జెట్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించింది. నిధుల కేటాయింపును కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ప్రజల సంక్షేమమే తనకు పరమావధి అని వ్యాఖ్యానించింది. కానీ కేటాయింపుల లెక్కల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం సమర్థించుకోలేకపోతోంది. ఇక ఇదే క్రమంలో వైసీపీ నేతలు సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని లెక్కలతో విమర్శిస్తున్నారు. అందులో ఒక వీడియో ఆలోచింపజేస్తున్నది.ట్విట్టర్లో పవర్ రేంజర్ (ట్రోల్స్) అనే ఐడీలో ఒక వీడియో తెగ సందడి చేస్తోంది.. దానికి " కూటమిని నమ్ముకున్న వాళ్ళ ముఖచిత్రం ఏమిటో" అనే ట్యాగ్ లైన్ ను జత చేశారు. ఆ వీడియోలో ఓ వ్యక్తి ఏపీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను లెక్కలతో సహా విమర్శిస్తున్నాడు. " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థులు 87, 42,000 మంది. ఇందులో 2,42,000 మందిని అనర్హులుగా ప్రకటిస్తే.. 85 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ అమ్మ ఒడికిగాను ?15000 చొప్పున ప్రతి ఏడాది ?12, 750 కోట్ల పైచిలుకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం ప్రభుత్వం ?9,400 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరందరికీ ఏటా 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే.. ?10,800 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ?6,300 కోట్లు.. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 53 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 23 లక్షల కనెక్షన్లను పక్కనపెట్టినా కోటి 30 లక్షల కనెక్షన్లకు.. వీటికి ప్రభుత్వం ఇచ్చే నగదు ఏటా ?3,500 కోట్లు. కానీ అలాట్ చేసిన బడ్జెట్ ?2,600 కోట్లు.
ఇలా కోతలు పెట్టుకుంటూ పోతే.. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటి? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరిగిందా కదా? జగన్మోహన్ రెడ్డి పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో రెండున్నర సంవత్సరాలు కరోనాకే పోయింది కదా. అయినప్పటికీ పథకాల అమలు నిలిపివేయలేదు కదా. మిగతా రెండున్నర సంవత్సరాల కాలంలోనూ బ్రహ్మాండంగానే పథకాలు అమలు చేశారు కదా. మరి ఇప్పుడు ఏమైంది? కరోనా రాలేదు.. లక్షల కోట్లు అప్పులు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కడికి పోతున్నాయి. బడ్జెట్లో కోతలు పెడుతున్నారని" ఆ వీడియోలో వ్యక్తి ప్రశ్నించారు. దీనిని వైసీపీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులో తెగ ప్రచారం చేస్తున్నాయి. మరి దీనిపై టిడిపి నాయకులు ఏ విధమైన కౌంటర్ ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.

# దాడి... రాజకీయాలకు సెలవు...

**విశాఖపట్టణం, మార్చి 3, పెన్ పవర్:** రాజకీయాలు.. ఎప్పుడు, ఎలా మారతాయో.. ఏ నాయకుడు.. ఏ క్షణంలో.. కనుమరుగైపోతాడో చెప్పలేని పరిస్థితి. మొన్నటి వరకు రాజకీయాలను ఏలిన వాళ్లు.. ప్రస్తుతానికి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. తెలుగుదేశంలో సీనియర్ నేతగా చక్రం తిప్పిన దాడి వీరభద్రరావు.. ప్రస్తుతం ఇంటికే పరిమితం అయ్యారట. అనకాపల్లిలో మాస్టారుగా పేరు తెచ్చుకున్న దాడి.. మౌనానికి.. స్వయం కృతాపరాధం కారణమని కొందరంటుంటే.. కనీసం కుమారుడికి కూడా దారి చూపించలేక పోయారని మరికొందరు చెప్పుకుంటున్నారు. దాడి వీరభద్రరావు.. ఉమ్మడి విశాఖ జిల్లాలో పేరు తెచ్చుకున్న నేత. అనకాపల్లి అనగానే టక్కున వీరభద్రరావు పేరు గుర్తొచ్చేంది. రెండు దశాబ్దాలకు పైగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆరేళ్లు ఎమ్మెల్సీగా, మండలి ప్రతిపక్ష నేతగా పనిచేసిన దాడి.. రాజకీయాలకు దూరమైపోయారు. ఎంతో మందికి పాఠాలు చెప్పి జీవితాన్ని ఇచ్చిన ఆయన.. రాజకీయాల్లో వేసిన తప్పటడుగులు వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ పండితులు చెబుతున్నారు.అనకాపల్లిలో మాస్టారు అంటే తెలియని వాళ్లు ఉండరు. ఔఖీ.. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై.. అందరితోనూ గౌరవంగా మాస్టారని పిలిపించుకున్నారు దాడి వీరభద్రరావు. 1985 నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రి అయ్యారు. 2004 వరకూ ఓ వెలుగు వెలిగారు. ఎమ్మెల్యే, మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012 వరకూ శాసనమండలిలో ఎమ్మెల్సీగా.. క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా వీరభద్రరావు పనిచేశారు.అక్కడ వరకూ దాడి రాజకీయ ప్రయాణం సజావుగానే కొనసాగినా.. ఎక్కడో చోట తప్పటడుగు తప్పదన్నట్లుగా ఆయన పొలిటికల్ కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికై.. పదవీకాలం పూర్తైన తర్వాత.. రెండోసారి ఎమ్మెల్సీగా చేయలేదనే కోపంతో.. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీతో విభేదించి.. బయటకు వచ్చేశారు. ఆనాడు జైలులో ఉన్న జగన్‌ను నేరుగా కలసి.. వైసీపీ కండువా కప్పుకున్నారు. అదే.. దాడి జీవితాన్ని పూర్తిగా మార్చిందనే వాదనలు ఉన్నాయి.టీడీపీ నుంచి వైసీపీ గూటికి వచ్చిన దాడి వీరభద్రరావు.. 2014 ఎన్నికల్లో తన కుమారుడు దాడి రత్నాకర్‌కు.. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీటు తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేయించారు. నిజానికి పొలిటికల్ కెరీర్ అంతా అనకాపల్లిలోనే జరగటంతో.. ఆ కుటుంబాన్ని విశాఖ పశ్చిమ ప్రజలు ఆహ్వానించలేకపోయారు. కొత్త నియోజకవర్గం కావటం, స్థానిక నేతలతో ఎలాంటి పరిచయాలు లేకపోవటంతో దాడి రత్నాకర్‌కు ఓటమి తప్పలేదు.ఊహించని విధంగా ఓటమి ఎదురుకావటంతో ఆయన కాస్త డిప్రెషన్‌కు లోనయ్యారట. పరిపక్వత చెందిన నేతగా.. హుందాగా వ్యవహరించే దాడి వీరభద్రరావు పూర్తిస్థాయిలో వైసీపీలోనే కంటిన్యూ అయ్యింటే.. బాగుండేదని ఆయనకు కాకపోయినా.. ఆయన వారసులకు లైన్ క్లియర్ అయ్యేదనే వాదన ఉంది. 2014 ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందటం.. పోటీ చేసిన చోట కొడుకు రత్నాకర్ ఓటమి చెందడంతో నిలకడలేని రాజకీయ నేతగా. ఆయన ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు.2019 ఎన్నికల నాటి వరకూ.. ఏ పార్టీలోనూ జాయిన్ కాకుండా.. సైలెంట్‌గా ఉన్న దాడి వీరభద్రరావు..వైసీపీ వేవ్ చూసి.. ఆ పార్టీ కచ్చితంగా అధికారం చేపడుతుందనే ఆలోచనతో మళ్లీ వైసీపీలోనే జాయిన్ అయ్యారట. 2019 ఎన్నికల్లో వీరభద్రరావు కుటుంబానికి.. వైసీపీ అధిష్టానం సీటు ఇవ్వలేదు. అంతేకాకుండా.. ఫ్యాన్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ దాడి కుటుంబానికి ఎలాంటి నామినేటెడ్ పదవులు కూడా కేటాయించలేదు. దీంతో.. జగన్‌పై తీవ్రఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసిన దాడి వీరభద్రరావు వైసీపీకి రాజీనామా చేసి.. 2024 ఎన్నికలకు ముందు మళ్లీ టీడీపీ గూటికి చేరారుమరోసారి తెలుగుదేశం గూటికి చేరిన దాడి వీరభద్రరావు.. తన కుమారుడు రత్నాకర్‌కు అనకాపల్లి సీటు ఇవ్వాలని పట్టుబట్టారట. అయితే ఏపీలో రాజకీయపార్టీలు కూటమిగా ఏర్పడటం.. వారికి కొన్ని సీట్లు కేటాయింటం వల్ల దాడి వీరభద్రరావు ఆశించిన విధంగా రత్నాకర్‌కు సీటు దక్కలేదు. అయినా.. పరిస్థితులను అర్థం చేసుకున్న దాడి వీరభద్రరావు..2004 నుంచి తనకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న కొణతాల రామకృష్ణకు ఎన్నికలలో సపోర్ట్ చేసి.. అనంతరం సైలెంట్ అయిపోయారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఎన్నో నామినేటెడ్ పదవులను మూడు పార్టీల్లోని నాయకులకు ఇస్తూ వచ్చినా.. ఆ జాబితాలో దాడి వీరభద్రరావు కానీ.. ఆయన కుమారుడు రత్నాకర్ పేరు గానీ లేదు. దీంతో ఆయన మరోసారి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే టాక్ నడుస్తోంది.ఎమ్మెల్సీగా పదవీకాలం ముగిసిన తర్వాత వైసీపీలో జాయిన్ కావటం..రాజకీయంగా నిలకడ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అందుకే దాడి వీరభద్రరావు, రత్నాకర్‌కు ఎలాంటి పదవులూ దక్కటం లేదనే చర్చ సాగుతోంది. మరోవైపు.. దాడి వీరభద్రరావు టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత కొడుకు రత్నాకర్‌కు వైసీపీ నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సీటు కేటాయించారు.అప్పటివరకూ దాడి వీరభద్రరావుకు కంచుకోటగా ఉన్న అనకాపల్లి స్థానంలో టీడీపీ నుంచి పీలా గోవింద్‌కు అవకాశం లభించింది. 2019 ఎన్నికల్లో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, 2024 ఎన్నికల్లో కొణతాల రామకృష్ణ వరుసగా గెలుస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో అనకాపల్లి సీటును కూటమి కోసం వదులుకున్న పీలా గోవింద్‌కు.. కీలకమైన నామినేటెడ్ పదవి ఇవ్వడమే కాకుండా.. 2029 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పార్టీ టికెట్ ఇస్తామని హామీ కూడా దక్కినట్లు టాక్ నడుస్తోంది. దీంతో ఆ నియోజకవర్గంలో వీరభద్రరావుకు చెక్ పడిందనే చర్చ సాగుతోంది.గవర సామాజిక వర్గానికి చెందిన దాడి వీరభద్రరావు? తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన టీడీపీని వీడి.. వైసీపీలోకి.. మళ్లీ ఆ పార్టీ నుంచి ఫ్యాన్ పార్టీకి మారటం వల్లే రాజకీయంగా నష్టం జరిగిందనే టాక్ నడుస్తోంది. ఇందువల్లే ఆయనకు నామినేటెడ్ పోస్టు కూడా రాలేదనే పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది. అదే సామాజికవర్గానికి చెందిన పీలా గోవింద్‌కు.. నామినేటెడ్ పదవితో పాటు 2029 ఎన్నికల్లో సీటు కూడా ఇస్తామని హామీ ఇచ్చారంటే.. దాడి రాజకీయజీవితానికి ఇక స్వస్తేననే వార్తలు గుప్పుమంటున్నాయిఒకప్పుడు సొంత క్యాడర్‌లో అనకాపల్లి రాజకీయాలను చక్రం తిప్పిన.. దాడి వీరభద్రరావు.. సొంత అనుచరగణాన్ని కూడా కోల్పోవలసి వచ్చిందని వార్తలు వినిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న దాడి కుటుంబంలో.. ఆయన కుమారుడు రత్నాకర్.. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన సీఎం రమేష్ వెంట తిరుగుతున్నారనే చర్చ సాగుతోంది. ఏది ఏమైనా.. రెండు పడవలపై కాలు పెట్టిన మాస్టారు ఫ్యామిలీ పొలిటికల్ కెరీర్‌కు ఎండ్ కార్డు పడినట్టేననే టాక్ బలంగా వినిపిస్తోంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# సైలెంట్ గా సైడ్ అయిపోయిన సీదిరి

**శ్రీకాకుళం, మార్చి 3, పెన్ పవర్:**మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు.. సిద్ధాంత పరమైన విమర్శల కంటే.. వ్యక్తిగత విమర్శలతోనే ఎక్కువ ఫేమస్ అయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఫస్ట్ టైం గెలిచినప్పటికీ అప్పలరాజుకి సీఎం జగన్ ఐదేళ్లపాటు మంత్రిగా చేసే ఛాన్స్ ఇచ్చారు. కానీ గెలవడమే మొదలు అప్పలరాజు పలాసలో ప్రతీకార రాజకీయాలకు పాల్పడి, అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. అందుకే రీసెంట్ ఎన్నికల్లో 40,350 ఓట్ల మెజారిటీతో అప్పలరాజుపై.. గౌతు శిరీష అలవోకగా గెలుపొందారు.పలాస నగరం నడిబొడ్డున ఉన్న స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం తొలగించే ప్రయత్నం చేయడం అప్పట్లో వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ స్థలం ఆక్రమించి గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేశారనే నెపంతో.. అధికారుల సాయంతో విగ్రహాన్ని తొలగించేగించేందుకు ప్రయత్నించారనే వాదన కూడా ఉంది. అయితే కేవలం గౌతు శిరీషాపై అక్కసు తోనే.. సీదిరి ఆ పని చేయించారనే విమర్శలు వెల్లువెత్తాయి. అలానే కోడేలు చెరువు ప్రాంతాన్ని టీడీపీ నాయకులు ఆక్రమించి.. ఇళ్లనిర్మాణాలు చేశారంటూ నిర్మాణాలని తొలగించడంతో అప్పట్లో పెద్ద రచ్చే జరిగింది. నిర్మాణాల కూల్చివేతని నిరసిస్తూ.. లోకేష్ పలాస వస్తుండగా ఆయనను అరెస్ట్ చేయడం కూడా విమర్శలకు దారి తీసింది.ఇదంతా ఒక ఎత్తయితే? అప్పలరాజు పలాసలో ఆక్రమణలకు పాల్పడుతున్నారని అప్పట్లో గౌతు శిరీష ఆరోపణలు చేశారు. మంత్రి అయిన తరువాత భూముల ఆక్రమణలతో పాటు.. సూది కొండ, నెమలి కొండలను కూడా నిబంధనలకి విరుద్ధంగా తవ్వేశారని శిరీషా విమర్శలు గుప్పిస్తునే వచ్చారు. పలాస నియోజకవర్గంలో మంత్రిగా అప్పలరాజు చేసిన అభివృద్ధి ఏమిలేదని ఐదేళ్ల పాటు ఎద్దేవా చేసేవారు. దీంతో పలాసలో సీదిరి అప్పలరాజు.. గౌతు శిరీషాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే వాతావరణం ఉండేదని టాక్ నడిచేది. తనపై చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక అప్పలరాజు శిరీషాని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు? ఆమె కొత్త ఇంటి నిర్మాణం సజావుగా జరగకుండా అడ్డంకులు సృష్టించారని టీడీపీ నేతలు ఫైర్ అవుతూనే ఉన్నారు. అంతటితో ఆగకుండా గౌతు శిరీషా పై సోషల్ మీడియాలో సైతం అసభ్యకరమైన పోస్టులు పెట్టించారని ఆరోపణలు ఉన్నాయివైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సీదిరి అప్పలరాజు తరచుగా మీడియా ముందుకు వచ్చే వారు. వైసీపీ పాలనపై పాజిటివ్‌గా స్పందించేవారు. అదే సమయంలో టీడీపీ, జనసేనలపై నిప్పులు చెరిగేవారు. అలాంటాయన ఇప్పుడు కొన్నాళ్లుగా ఆయన కనిపించడం లేదు. పలాస నియోజకవర్గంలోనూ ఆయన పేరు వినిపించడం లేదు. ఆయన కూడా కనిపించడం లేదు. ఎక్కడున్నారో కూడా చెప్పకుండా.. కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్నారు.నిజానికి ఎన్నికలకు ముందు, తర్వాత కూడా సీదిరి రాజకీయాలు జోరుగా సాగాయి. వరుస విజయాలతో ఆయన దూసుకుపోవాలని అనుకున్నా.. గత ఎన్నికల్లో సొంత సామాజిక వర్గం ఆయనకు దూరమైంది. ఆ తర్వాత ఒకటి రెండు సార్లు మీడియా ముందుకు వచ్చినా.. తర్వాత సైలెంట్ అయ్యారు. దీనికి కారణం వేరే ఉందని అంటున్నారు



పరిశీలకులు. అప్పలరాజు మంత్రిగా ఉన్న చేసిన సమయంలో పాల్పడిన అక్రమాలపై ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టి పెట్టారంట. ఎక్కడ ఎంత మేరకు నిధులు దారిమళ్లాయన్న విషయంపై ఆమె కూపీ లాగుతున్నారంట. ఈ విషయాలు ఇంకా బయటకు పొక్కక ముందే.. మాజీ మంత్రి తనంతట తానే సైలెంట్ కావడం అనుమానాలకు తావిస్తోంది. ఎక్కడా ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేయడం కానీ.. నియోజకవర్గంలో ప్రెస్ మీట్లు పెట్టడం కానీ చేయడం లేదు. దీని వెనుక ఆయన భయపడుతున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.మరోవైపు.. వైసీపీలోనూ.. సీదిరిని వ్యతిరేకిస్తున్న వర్గం.. ఈ విచారణ ఎంత త్వరగా జరిగితే అంత బాగుంటుందని కోరుకుంటుండడం గమనార్హం. అధికారంలో ఉన్నప్పుడు.. తమను పట్టించుకోలేదన్న ఆగ్రహంతో సీదిరిని పలాస వైసీపీ ఇన్చార్జ్‌గా తప్పించాలని వైసీపీ వర్గాలే డిమాండ్ చేస్తున్నాయి .. ఇలాంటి పరిస్థితుల్లోటీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీషకూడా .. సమయం చూసుకుని సిదిరిపై చర్యలకు పావులు కదుపుతుండటంతో ఆ డాక్టర్ కం పొలిటీషియన్ సైలెంట్ అయిపోయారంట. సదరు మాజీ మంత్రివర్యులు వైసీపీ నాయకులకు కూడా అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్నారట. మరి మున్ముందు ఆయన పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రాహుల్ హత్యలో తెరపైకి కొత్త పేర్లు

**విజయవాడ మార్చి 3, పెన్ పవర్:**
ఏపీలో సంచలనం సృష్టించిన, 2021లో జరిగిన పారిశ్రామికవేత్త కరణం రాహుల్ హత్య కేసులో సూత్రధారులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి అని పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కోరాడ విజయ్‌కుమార్ ఆరోపించారు. హత్య చేయించింది తలశిల రఘురామ్, వెలంపల్లి శ్రీనివాస్ అని సంచలన ఆరోపణలు చేశారు.. ఆ కేసులో తాము నిర్దోషులమని, తమను కావాలనే ఇరికించారని అన్నారు. ఆ ఇద్దరు మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితో కలసి ఫ్యాక్టరీ నిర్మాణానికి రాహుల్ రూ.40 కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ హత్య జరగడానికి ముందు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దగ్గర ఆ రూ.40 కోట్లు తీసుకున్నారని చెప్పారు. ఈ ఒప్పందంలో గొడవల కారణంగానే హత్య జరిగిందని పేర్కొన్నారు. హత్య డైరెక్షన్ మొత్తం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిదేనని.. పాల్గొన్నది, చేయించింది తలశిల రఘురామ్, వెల్లంపల్లి శ్రీనివాస్ అని ఆరోపించారు. ఈ సమాచారం సేకరించేందుకు తమకు చాలా సమయం పట్టిందన్నారు. ఈ హత్య చేసింది తాము కాదని నాటి సీఎం జగన్‌కు, హోంమంత్రికి వినతిపత్రాలు ఇచ్చామని గుర్తుచేశారు. హత్యలో పాల్గొన్నవారిని మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నాని పేర్కొన్నారు. తమ ప్రాణాలకు హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఇన్వెస్టిగేషన్ మార్చాలని సత్యనారాయణ, విజయ్కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. రాహుల్ తండ్రి సైతం కేసును సీబీఐకి ఇవ్వాలని హైకోర్టులో రిట్ వేశారని, కేసును సీఐడీకి గానీ, సీబీఐకి గానీ ఇచ్చి పునర్విచారణకు ఆదేశించాలని కోరారు. పోలీసులు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆ వీడియోను ఆనాటి మంత్రులకు పంపారని ఆరోపించారు. తాము జైలు నుంచి వచ్చేసరికి ఈ కేసులోని వాస్తవాలను వైసీపీ నేతలు మాయం చేశారని ఆరోపించారు. వైసీపీ నేతలకు, ఆనాటి విజయవాడ సీపీ బత్తిన శ్రీనివాసులుకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను బయటకు తీస్తే నిజానిజాలు నిగ్గుతేలుతాయన్నారు. కేసు కోర్టులో ఉంది కాబట్టి తాము ఎక్కువ మాట్లాడదలుచుకోలేదని, ఈ కేసులో పోలీస్ ఇన్వెస్టిగేషన్ తో పాటు ఈడీ, ఇన్కమ్ టాక్స్ కూడా ఇన్వెస్టిగేషన్ జరపాలని.. అప్పుడే రాహుల్ అతని తండ్రి ఆర్థిక పరిస్థితి తెలుస్తుందన్నారు. అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఒంగోలు జడ్పీ కాలనీకి చెందిన కరణం రాహుల్ కెనడాలో ఎంఎస్ పూర్తిచేసి, కొన్నాళ్లు అక్కడే ఉద్యోగం చేశారు. తిరిగొచ్చి విజయవాడకు మకాం మర్చారు. గతంలో తమ కుటుంబానికి పరిచయం ఉన్న కోరాడ విజయకుమార్‌తో పాటు, బొబ్బా రాహుల్ చౌదరి, బొబ్బా వెంకటేశ్వరరావులతో కలిసి కృష్ణా జిల్లా జి.కొండూరులో జిక్సిన్ సిలిండర్స్ పేరుతో కంపెనీ ఏర్పాటుచేశారు. ఇందులో రాహుల్, కోరాడ, స్వామికిరణ్, బొబ్బా రాహుల్ చౌదరి, అతడి తండ్రి వెంకటేశ్వరరావు కలిపి రూ.36 కోట్ల పెట్టుబడి పెట్టారు. దీనికి రాహుల్ ఎండీగా ఉన్నారు. ఆ తర్వాత వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. దీంతో భాగస్వాముల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే 2021 ఆగస్టు 18న రాహుల్ కారులో ఉన్న ఛార్జర్ వైరుతో గొంతు నులిమి హతమార్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన ఈ హత్యలో 14 మంది పాల్గొన్నారని విజయవాడ పోలీసులు తేల్చారు. ఈ కేసులో కోగంటి సత్యనారాయణ, విజయకుమార్ తోపాటు అనంత్ సత్యనారాయణ, జానీ, కోటి, బాబు, రవికాంత్ తదితరులను అరెస్ట్ చేశారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# మార్చిలోనే మండుతున్న ఎండలు

**విజయవాడ, మార్చి 3, పెన్ పవర్:** మార్చి నెలలో ఉష్ణోగ్రతలు మామూలుగానే ఉంటాయి. అటు చలికాలానికి, ఇటు ఎండాకాలానికి మధ్యలో ఉండే నెల కావడంతో పెద్దగా ఉష్ణోగ్రతల నమోదు ఉండదు. కానీ ఈసారి ఫిబ్రవరి నెలలోనే సూర్యుడు సుర్రుమనిపించాడు. ఇప్పుడు మార్చి నెల ప్రారంభమైంది. రోజులు గడిచేకొద్దీ ఉష్ణోగ్రతల పెరుగుదల రికార్డు స్థాయిలో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ శనివారం కీలక విషయాలు వెల్లడించింది. మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం ఉంటుందని, తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని చావు కబురు హాట్‌గా చెప్పింది.ఈ ఏడాది ఫిబ్రవరి నెల మొదటి నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం పూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం భయపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా భానుడు ప్రతాపం చూపించాడు. దీంతో గత రికార్డులన్నీ చెరిగిపోయాయి. 124 ఏళ్లలోనే అత్యధిక వేడి నెలగా ఫిబ్రవరి నిలిచింది. గత నెలలో సగటున 22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 1901 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవ్వడం ఇదే తొలిసారి.ఫిబ్రవరిలోనే అల్లాడిపోయిన జనానికి ఈ మార్చి నెల మొదటి నుంచే మరింత చెమట పట్టనుంది. అక్కడా ఇక్కడా అనే తేడా లేకుండా సుర్రుమనిపించేందుకు సూర్యుడు ప్రిపేర్ అయ్యాడు. ఇకపై 36 నుంచి 38 డిగ్రీల మధ్యే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా జారీ అయింది. రాత్రి పూట కూడా క్రమేపీ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. వడగాల్పుల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు.రాయలసీమ ప్రాంతంలో ఇవాళ, రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందంటున్నారు అధికారులు. దక్షిణ కోస్తాలోనూ సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఉత్తర కోస్తాలోనూ ఇదే తీరు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు గోవా, కొంకణ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరగనుంది. వేడి గాలులు కూడా వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు చేసింది. ఫిబ్రవరిలో వర్షపాతం సాధారణం కంటే 50 శాతం తగ్గింది. దీంతో భూమిలో, గాలిలో తేమ శాతం తగ్గింది. వేడి పెరగడానికి ఇదో కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలు తలచుకుని జనం భయపడిపోతున్నారు. వారి భయానికి తగ్గట్టే అధికారులు బ్యాడ్ న్యూస్ చెప్పారు. ఈసారి ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 46 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. గొడుగు వాడితే మంచిది. మజ్జిగ, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవడం మొదలు పెట్టాలి. తేలికపాటి ఆహారం తీసుకోవాలి. మసాలా ఫుడ్‌కు దూరంగా ఉండాలి. తరచూ నీళ్లు తాగడం వంటివి చేస్తుండాలి అని నిపుణులు సూచిస్తున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# నో ఫ్లయింగ్ జోన్ గా తిరుమల

**తిరుమల, మార్చి 3, పెన్ పవర్:** కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల క్షేత్రం పవిత్రతను కాపాడేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి తిరుమల క్షేత్రానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అన్యమత ఉద్యోగులను పలువురిని రిలీవ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆలయ పవిత్రతను కాపాడేందుకు నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు టీటీడీ చైర్మన్ లేఖ రాశారు.ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమలపై ఎటువంటి విమానాలు వెళ్లకూడదని పండితులు చెబుతుంటారు. అయినప్పటికీ పలుమార్లు విమానాలు ఆలయం పై చక్కర్లు కొట్టిన ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. తిరుమలకు సమీపంలో రేణిగుంట విమానాశ్రయం ఉన్న నేపథ్యంలో, ఇలాంటి ఘటనలు జరిగే అవకాశాలు ఉంటాయని కూడా స్థానికులు అభిప్రాయ పడే పరిస్థితి. కానీ ఆలయ పవిత్రతను కాపాడేందుకు తిరుమల ఆలయం పై నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఆలయం పై విమానం ఎగరడం అపచారంగా భక్తులు భావిస్తారు. అందుకే తిరుమలను నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పవచ్చు.తాజాగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు ఇదే అంశానికి సంబంధించి కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖలో తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని చైర్మన్ కోరారు. ఆగమశాస్త్రం ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఆయన కోరారు. తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు, ముఖ్యంగా హెలికాప్టర్లు ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. తిరుమల యొక్క సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి నో ఫ్లయింగ్ జోన్ ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుందని లేఖలో చైర్మన్ పేర్కొన్నారు. అయితే చైర్మన్ లేఖపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తిరుమలను నో ఫ్లై ఫ్లయింగ్ జోన్ గా ప్రకటిస్తే ఎప్పటినుండో భక్తులు కోరుతున్న డిమాండ్ నెరవేరినట్లని చెప్పవచ్చు.ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఉదయం 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది. కాగా ఈనెల 4 వ తేదీన స్థానిక భక్తులకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పించనున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# సజ్జల మెడపై కత్తి

**విజయవాడ, మార్చి 3, పెన్ పవర్:** సీపీ అధికారంలో ఉండగా ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సజ్జల రామకృష్ణారెడ్డిని ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో అన్ని శాఖలను ఆయనే పర్యవేక్షిస్తూ ముఖ్యంగా పదేళ్ల పాటు హోం శాఖను తాను వెనకనుంచి నడిపించారని నాడు విపక్షాలు ఆరోపించాయి. ఆయనకు సకల శాఖల మంత్రిగా కూడా పేరు పెట్టారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సజ్జల సంగతి చూస్తామని నాడు టీడీపీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. అయితే అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయకపోవడంపై పార్టీ క్యాడర్ నుంచి టీడీపీ అధినాయకత్వానికి విమర్శలు ఎదురవుతున్నాయి.మిగిలిన నేతలందరూ ఒక ఎత్తు. సజ్జల రామకృష్ణారెడ్డి మరొక ఎత్తు. జగన్ ఆదేశాలను నేరుగా పర్యవేక్షిస్తూ వాటిని అమలు చేయడంలో సజ్జల మాత్రమే ప్రధానంగా వ్యవహరించారని టీడీపీ నేతలు గతంలో ఆరోపణలు చేశారు. మేకతోటి సుచరిత, తానేటి వనిత హోంమంత్రిగా ఉన్న సమయంలో వారి మాట కన్నా సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలే హోంశాఖలో చెల్లుబాటు అయ్యేవని చెబుతారు. నాడు టీడీపీ చీఫ్ చంద్రబాబు నుంచి అనేక మంది నేతలు, కార్యకర్తలు జైలు పాలవ్వడానికి, అక్రమ కేసులు ఎదుర్కొనడానికి కారణం సజ్జల అని పసుపు పార్టీ నేతలు తడుముకోకుండా చెబుతారు. అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారంటూ టీడీపీ క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తుంది.టీడీపీ అధినేత చంద్రబాబు తో పాటు నారా లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను నాడు వైసీపీ నేతలు దూషించినప్పటికీ, వారి కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో మీడియా సమావేశాలు పెట్టినప్పటికీ, దానికి కారణం వారు కాదని ఆ స్క్రిప్ట్ సజ్జల రామకృష్ణారెడ్డిదేనని టీడీపీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. స్వతహాగా జర్నలిస్ట్ కావడంతో ఎవరు ఏం మాట్లాడాలో ముందుగానే సజ్జల నిర్ణయించి స్క్రిప్ట్ తయారు చేసి పంపేవారని, దానికి అనుగుణంగా నేతలు మాట్లాడే వారని వైసీపీ నేతలే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సజ్జల రామకృష్ణారెడ్డిని అలా వదిలేయడం పై టీడీపీ క్యాడర్ గుర్రమంటుంది. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా వింగ్ కు చీఫ్ గా వ్యవహరిస్తూ టీడీపీ నేతలపై బురద జల్లిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారుదీంతో తర్వాత లక్ష్యం సజ్జల రామకృష్ణారెడ్డి అని ఏపీలో ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అనేక కేసుల్లో ఆయన ఇప్పటికే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కొన్నింటి విషయంలో తనను అరెస్ట్ చేయవద్దంటూ తాజాగా కూడా సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయినా సరే టీడీపీ నేతలు మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి, తమ పార్టీ క్యాడర్ పై వేధింపులకు పాల్పడిన ఎవరినీ వదలిపెట్టబోమంటూ నేతలు చెబుతుండటంతో సజ్జల రామకృష్ణారెడ్డి మెడపై కత్తి వేలాడుతుందనే చెప్పాలి. ఎప్పుడైనా... ఏ కేసులోనైనా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయన్నది టీడీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## ఇండియా , ఆస్ట్రేలియా హైఓల్టేజ్ మ్యాచ్..

# రద్దయితే ఫైనల్లో మనమే..!





హైదరాబాద్ పెన్ పవర్: ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియగా.. మంగళ, బుధవారాల్లో సెమీ ఫైనల్ పోరు జరగనుంది. మంగళవారం(మార్చి 04) మొదటి సెమీఫైనల్లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఆతిథ్యమివ్వనున్న ఈ మ్యాచ్ మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే ఈ టోర్నీలో మూడు మ్యాచ్‌లు(ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ , బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా) వర్షార్పణం అయ్యాయి. దాంతో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే పరిస్థితి ఏంటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రద్దయితే ఎవరికి లాభం..? రిజర్వ్ డే ఉందా, లేదా..? అనేది చూద్దాం..

**రిజర్వ్ డే..**

చాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే కేటాయించారు. అందువల్ల మ్యాచ్ రోజు వర్షార్పణం అయినా.. ఆ మరుసటి రోజు మ్యాచ్ నిర్వహిస్తారు. మార్చి 4న జరిగే మొదటి సెమీఫైనల్‌కు మార్చి 5న రిజర్వ్ డే ఉంది. అలాగే, మార్చి 5న జరగనున్న రెండవ సెమీఫైనల్‌కు మార్చి 6న రిజర్వ్ డే ఉంది.

**5 గంటలు అదనపు టైమ్..**

భార, ఆస్ట్రేలియా మ్యాచ్ దుబాయ్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌కు వరుణుడు అడ్డుపడే అవకాశాలు దాదాపు లేవు. ఒకవేళ వర్షం అంతరాయం కలిగించినా.. అదే రోజు మ్యాచ్ పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు. అందుకు ఐదు గంటల అదనపు సమయం కూడా ఉంది. బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయం వేచి చూస్తారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, రిజర్వ్ డే రోజు మ్యాచ్ ఆగిపోయిన దగ్గర నుంచి తిరిగి ప్రారంభమవుతుంది.

**రెండో జట్టు 25 ఓవర్లు ఆడితేనే ఫలితం..**

నాకౌట్ మ్యాచ్‌ల్లో DLS పద్ధతి ద్వారా ఫలితం నిర్ణయించడాన్ని 20 ఓవర్ల నుండి 25 ఓవర్లకు పెంచారు. అనగా, మొదట ఒక జట్టు బ్యాటింగ్ పూర్తై.. రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసే జట్టు కనీసం 25 ఓవర్లు పూర్తి చేసి ఉండాలి. అప్పుడే DLS పద్ధతిలో ఫలితం నిర్ణయిస్తారు.

ఒకవేళ రిజర్వ్ డే రోజున కూడా మ్యాచ్ పూర్తి కాకపోతే, గ్రూప్ దశలో పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అదే జరిగితే టీమిండియా.. ఫైనల్లో అడుగు పెడుతుంది. ఇదీ ఒకందుకు మనకు మంచిదే.

## ప్లేయింగ్ 11లో వరుణ్,మెక్‌గుర్క్.. భారత్, ఆస్ట్రేలియా తుది జట్టు ఇదే!

హైదరాబాద్ పెన్ పవర్: ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగబోయే సూపర్ సెమీస్ ఫైట్ కు రంగం సిద్ధమైంది. మంగళవారం (మార్చి 4) భారత్, ఆస్ట్రేలియా జట్లు దుబాయ్ వేదికగా తొలి సెమీ ఫైనల్లో తలపడనున్నాయి. మరి కొన్ని గంటల్లో ఫైనల్ బెర్త్ కోసం ఇరు జట్లు అమీ తుమీ తేల్చుకునేందుకు సై అంటున్నాయి. దుబాయ్ వేదికగా జరగనున్న ఈ మెగా సమరంలో రోహిత్ సేన ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. భారత కాలమాన ప్రకారం మ్యాచ్ మంగళవారం మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు స్పిన్నర్లతో ఆడిన భారత్.. అనూహ్యంగా కివీస్‌పై నలుగురిని రంగంలోకి దింపి మంచి ఫలితం సాధించింది. ఇందులో ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు కాగా.. మరో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు. ఇదే జట్టును ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్లో బరిలోకి దింపొచ్చు. న్యూజిలాండ్ పై వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు పడగొట్టాడు. దాంతో, అతన్ని తప్పించే ఆలోచన ఉండకపోవచ్చు. ఒకవేళ హర్షిత్ రానాను ఆడించాలనుకుంటే కుల్దీప్ బెంచ్ కు పరిమితం చేయొచ్చు. కుల్దీప్ ను కొనసాగిస్తే హర్షిత్ రాణా ప్లేయింగ్ 11 లో చోటు దక్కకపోవచ్చు. బ్యాటింగ్ లో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. బ్యాటింగ్ ఆర్డర్ లో ఓపెనర్లుగా రోహిత్ శర్మ, గిల్ ఇన్నింగ్స్ ఆరంభిస్తారు. కోహ్లీ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ కు వస్తారు.ఆల్ రౌండర్లుగా హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ తుది జట్టులో ఉండడం ఖాయం. వీరు ముగ్గురు జట్టులో ఉండడం వలన బ్యాటింగ్ డెప్త్ ఉంటుంది. 8 వ స్థానం వరకు భారత్ బ్యాటింగ్ దళం బలంగా ఉంటుంది. మరోవైపు ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్ తో ఆడిన జట్టులో ఒక్క మార్పుతో బరిలోకి దిగుతుంది. గాయపడిన షార్ట్ స్థానంలో జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ జట్టులో చేరనున్నాడు.

**తుది జట్లు(అంచనా)**



**భారత్:**
రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ , శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

**ఆస్ట్రేలియా:**
జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కారీ, గ్లెన్ మాక్స్‌వెల్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.

# కేకేఆర్‌కు కొత్త కెప్టెన్ వచ్చేశాడోచ్!

**కెప్టెన్ గా అజింక్య రహానేను ఎంపిక చేసిన కోల్‌కతా**

**వైస్ కెప్టెన్ గా వెంకటేశ్ అయ్యర్ నియామకం**

**ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా యాజమాన్యం ప్రకటన**



హైదరాబాద్ పెన్ పవర్: ఐపీఎల్ 2025 సీజన్ కు సంబంధించి కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ తమ జట్టుకు సారథిని ప్రకటించింది. కెప్టెన్ గా అజింక్య రహానేను ఎంపిక చేసింది. అలాగే వైస్ కెప్టెన్ గా వెంకటేశ్ అయ్యర్‌ను నియమించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా టీమ్ మేనేజ్ మెంట్ కీలక ప్రకటన చేసింది. "అజింక్య రహానే లాంటి సీనియర్ ప్లేయర్ అనుభవం జట్టును ముందుండి నడిపించడంలో సహాయపడుతుంది. అతనికి, కేకేఆర్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న వెంకటేశ్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా తోడ్పాటు అందిస్తాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో మేము మరోసారి తప్పకుండా టైటిల్ గెలుస్తామని భావిస్తున్నాం" అని కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ పేర్కొన్నారు. ఇక గతేడాది శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కేకేఆర్ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి అతడిని కోల్‌కతా అంటిపెట్టుకోలేదు. దాంతో వేలంలో శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ దక్కించుకొని సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఇక రహానే గతంలో రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పుణే సూపర్ జాయింట్స్ జట్లకు సారథిగా వ్యవహరించాడు. ఆ అనుభవం కేకేఆర్‌కు ఉపయోగపడనుంది. అలాగే ప్రస్తుతం ముంబయి రంజీ జట్టుకు కూడా అతడే కెప్టెన్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అందుకే కోల్‌కతా ఫ్రాంచైజీ యాజమాన్యం రహానే అనుభవాన్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటుందని అర్థమవుతోంది.



వైట్‌లో గార్జియస్ కావ్యా థాపర్ విజన్

# ఎన్టీఆర్ మళ్ళీ తగ్గాడు



యంగ్ టైగర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు ఉన్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్లతో నేషనల్ వైడ్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రశాంత్, ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి మరింత మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌ను తెరకెక్కించబోతున్నారు. ఇది స్టైలిష్ మేకింగ్, హై వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ కలిగిన భారీ పాన్ ఇండియా సినిమా కానుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఎనౌన్స్ అయినప్పటి నుండి లుక్, కథ గురించి అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఈ సినిమాకి సంబంధించిన కాన్సెప్ట్, బడ్జెట్ విషయాలను గమనిస్తే, ఇది మామూలు సినిమా కాదని అర్థమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. లేటెస్ట్ టాక్ ప్రకారం, ఈ సినిమా కోసం 350-400 కోట్ల మధ్య బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తోంది. యాక్షన్ పార్ట్, విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ రేంజ్‌లో ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కథ నార్త్ ఈస్ట్ మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని, డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర గతంలో ఎన్నడూ చేయని విధంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. హీరో క్యారెక్టర్ డిజైన్ విషయానికి వస్తే, ప్రశాంత్ నీల్ తన మార్క్ మాస్ మేనరిజం పక్కాగా ఫాలో అవుతాడు. ఎన్టీఆర్ ఇప్పటివరకు తన కెరీర్‌లో ఇలా కనిపించలేదని, అతని లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను మరో లెవెల్‌కు తీసుకెళ్లేలా ఉంటుందని టాక్. ఈ సినిమా ఎన్టీఆర్ కెరీర్‌లో 'కంప్లీట్ ట్రాన్స్‌ఫర్మేషన్ మూవీ' అనే రేంజ్‌లో ఉండబోతుందని అంటున్నారు. ఈ సినిమాలో పాత్ర కోసం ఎన్టీఆర్ ఏకంగా 14 కిలోల బరువు తగ్గినట్లు సమాచారం. గతంలో 'యమదొంగ' కోసం రాజమౌళి చెప్పినట్టుగానే ఎన్టీఆర్ తన బరువును భారీగా తగ్గించి కొత్త లుక్‌లో కనిపించారు. ఇప్పుడు అదే విధంగా, ప్రశాంత్ నీల్ కోసం మళ్లీ ఎన్టీఆర్ బరువు తగ్గినట్లు తెలుస్తోంది. ప్రశాంత్ విజువలైజ్ చేసిన పాత్రకు పూర్తి న్యాయం చేయడానికి ఎన్టీఆర్ తన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై బాగా కేర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ ట్రైనింగ్, స్ట్రిక్ట్ డైట్ ఫాలో అవుతూ 14 కేజీలు తగ్గి, మేకోవర్ అయ్యాడట. ఈ సినిమాలో ఎన్టీఆర్ రెండు విభిన్నమైన షేడ్స్‌లో కనిపించబో తున్నారని టాక్. ఒకటే పాత్రలో డ్యూయల్ షేడ్స్‌తో ఆకట్టుకునేలా ప్రశాంత్ స్క్రిప్ట్‌ను డిజైన్ చేశాడని తెలుస్తోంది. ఒక షేడ్‌లో ఎన్టీఆర్ చాలా సింపుల్‌గా కనిపించగా, మరో షేడ్‌లో మాత్రం పూర్తి రఫ్ %aa% ఇంటెన్స్ లుక్‌లో ఉండనున్నారని సమాచారం.దఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైందని సమాచారం. ఫస్ట్ షెడ్యూల్ పూర్తయిందని, రెండో షెడ్యూల్‌కు ప్రిపరేషన్స్ జరుగుతున్నాయని టాక్. మేకర్స్ ఈ సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. జనవరి 2026లో ఈ పాన్ ఇండియా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. షూటింగ్ పూర్తయిన తర్వాత భారీ ప్రమోషన్స్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది.



రాశి ఖన్నా యొక్క అద్భుతమైన క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com